RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 139 ISSUE NO : 139 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం,నవంబర్,22,2025 Saturday,November,22,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

## డెడికేషన్ కమిషన్ నివేదికకు
# మంత్రివర్గం ఆమోదం

**మంత్రుల వద్దకే ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్న అధికారులు**

- రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ రేపు ఉత్తర్వులు
- రేపు జీవో జారీ చేయనున్న పంచాయతీరాజ్ శాఖ
- జీవోకు అనుగుణంగా రిజర్వేషన్లు ఖరారు చేయనున్న ఎంపీడీవోలు, ఆర్డీవోలు
- రాష్ట్రంలో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండేలా కొత్త రిజర్వేషన్లపై నివేదికను డెడికేటెడ్ కమిషన్ నిన్న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పణ




**హైదరాబాద్,నవంబర్21,** రాష్ట్రంలో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండేలా కొత్త రిజర్వేషన్లపై నివేదికను డెడికేటెడ్ కమిషన్ నిన్న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రుల వద్దకే ఫైలును పంపించి ఆమోదం తెలుపుతూ సంతకాలు తీసుకున్నారు. దీనితో గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ రేపు జీవో జారీ చేయనుంది.పంచాయతీలు, వార్డులలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ శనివారం పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయిస్తారు. రేపు, ఎల్లుండి జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయనుంది.



## ఉద్యోగుల కోసం కేంద్రం
# కొత్త లేబర్ కోడ్‌లు

- అమల్లోకి వచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు
- కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏడాదికే గ్రాట్యుటీ పొందే అవకాశం
- ఐటీ ఉద్యోగులకు ప్రతినెలా 7వ తేదీలోపు జీతాలు తప్పనిసరి

దేశంలోని కోట్లాది మంది ఉద్యోగుల సంక్షేమం, భద్రతను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న 29 పాత కార్మిక చట్టాలను ఏకీకృతం చేస్తూ రూపొందించిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను శుక్రవారం నుంచి అమలులోకి తీసుకొచ్చింది. వేజెస్ కోడ్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, సోషల్ సెక్యూరిటీ కోడ్, ఆక్యుపేషనల్ సేఫ్టీ కోడ్ అనే ఈ నాలుగు సంస్కరణలు వ్యవస్థీకృత, అసంఘటిత రంగాల్లోని కార్మికులకు సమగ్రమైన రక్షణ కవచాన్ని అందించనున్నాయి. ఈ కొత్త నిబంధనలు ఉద్యోగ భద్రత, సకాలంలో వేతనాలు, సామాజిక భద్రత, మహిళల సాధికారత వంటి అంశాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## సీఎంకు నన్ను
# అరెస్ట్ చేసే ధైర్యం లేదు

- ఈ-కార్ రేసు కేసులో లై డిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధమన్న కేటీఆర్
- కడియంను కాపాడేందుకే దానం నాగేందర్ తో రాజీనామా చేయించే ప్రయత్నం అని ఆరోపణ
- అనర్హత వేటు తప్పించుకునేందుకే ప్రభుత్వం ఎత్తుగడ అని విమర్శలు




**హైదరాబాద్,నవంబర్21,** సీఎం రేవంత్ రెడ్డికి తనను అరెస్ట్ చేసే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వంపై, కాంగ్రెస్ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ-కార్ రేసు కేసులో ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. నేను ఏ తప్పూ చేయలేదు. అందుకే లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నా" అని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణలో భారీగా
# ఐపీఎస్‌ల బదిలీ

**32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్,నవంబర్21** తెలంగాణలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ బదిలీలలో భాగంగా పోలీసు శాఖలోని ప్రధాన విభాగాలకు కొత్త సారథులను నియమించింది. చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ (పర్సనల్) వంటి అత్యంత కీలకమైన బాధ్యతలను అప్పగించింది.మహేశ్వరం డీసీపీగా నారాయణరెడ్డి, ఏడీజీ (పర్సనల్) గా చౌహాన్, నాగర్ కర్నూలు ఎస్పీగా సంగ్రామ్ పాటిల్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్ర, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీశ్, వనపర్తి ఎస్పీగా సునీత, నార్కోటిక్ ఎస్పీగా పద్మలను బదిలీ చేసింది. మల్కాజ్‌గిరి డీసీపీగా శ్రీధర్, సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ఖార్గే, టాస్క్‌ఫోర్స్ డీసీపీగా వైభవ్ గైక్వాడ్, సీఐడీ డీజీగా పరిమళ నూతన్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎం. చేతనలు నియమితులయ్యారు.






## మత్స్యకారుల సంక్షమానికి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మత్స్యకారుల సంక్షమానికి ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,నవంబర్21** ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవసందర్భంగా ఈ వృత్తిపై జీవిస్తున్న గంగపుత్రులకు , బెస్తలకు, గుండ్లకు, ముదిరాజ్ లకు మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు వెన్నెముఖగ నిలుస్తున్న మత్స్యకారుల సంక్షమానికి ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ వృత్తి పరిరక్షించి పేదలకు ఆహారంగా అందించే చేప పిల్లల పంపిణీ, చేప పిల్లల ద్వారా వ్యావహారికంగా వృత్తిని కాపాడుతూనే ఆర్థికంగా ఎదగడానికి వృత్తిపై ఆధారపడ్డ మీ అందరికీ ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు అన్నారు. మీ అందరికీ మంచి జరగాలని, ఆర్థికంగా వృద్ధి సాధించాలని కోరుకుంటున్నానని మంత్రి పొన్నం తెలిపారు.

## హైడ్రా కబ్జాలను
# పట్టించుకోవడం లేదు

- మహేశ్వరంలో సబిత అనుచరులు చెరువులను కబ్జా చేస్తున్నారని ఆరోపణ
- కబ్జాలపై సబిత స్పందించకపోవడం దారుణమన్న కవిత
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసిందని వ్యాఖ్య
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,నవంబర్21,** మాజీ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి అనుచరులే చెరువులను కబ్జా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కబ్జాలపై ఆమె స్పందించకపోవడం దారుణమని కవిత విమర్శించారు. హైడ్రా కూడా కబ్జాలను పట్టించుకోవడం లేదని ఆమె అన్నారు.

## ఏపీ ప్రయోజనాలను
# కాపాడాలి

**కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి: సీఎం చంద్రబాబుకు జగన్ లేఖ**

**అమరావతి,నవంబర్21,** కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్–%××% (కేడబ్ల్యూడీటీ–%××%) ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు.



# శాస్త్రీయ దృక్పథమే సమాజ ప్రగతికి పునాది..

## - శాస్త్రవేత్త రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య






**నాగారం, నవంబర్ 21, (తెలంగాణ దిశ) :**జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ను శుక్రవారం నాగారం ప్రభుత్వ పాఠశాలలో పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, పరిశోధనా మైండ్ సెట్ తప్పనిసరిగా పెంపొందించుకోవాలని సూచించారు. కీసర మండల జనవిజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో పరీక్ష ప్రారంభానికి ముందు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాములు ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక సైన్స్ కమ్యూనికేషన్ సబ్ కమిటీ కన్వీనర్ రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ.. నేటి యువతలో శాస్త్రీయ దృక్పథం అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా 8,9,10, తరగతుల్లో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రశ్నించే స్వభావమన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించుకునే అలవాటు కోసం చెకుముకి పరీక్షలు కీలకమని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లాస్థాయి చెకుముకి పరీక్షలు నవంబర్ 28న కొంపల్లి సుందర అకాడమీ సంస్థలో నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు మీడియంలో నాగారం, కీసర, దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయని తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో నాగారం, కీసర, చీర్యాల్ ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ లో సెరినిటీ మోడల్ హైస్కూల్ నాగారం, సెరినిటీ మోడల్ హైస్కూల్ కీసర, వీఎంఆర్ గ్రామర్ హైస్కూల్ బండ్లగూడ, అలాగే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నుండి కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, చార్మినార్ పాఠశాలలు ఎంపికయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కీసర మండల నాయకులు శేషగిరి రావు, ఎంఎల్ చౌదరి, కృష్ణ, రాజన్ సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీల కోసం రగడ..!

**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ దిశ :** ఇసుక క్వారీల కోసం రగడ మొదలైంది. ఓ వర్గానికి గుత్తేదారులు వంతపాడుతూ.. అధికారులతో పావులు కదుపుతూ ఇసుక క్వారీని తమకు కాకుండా చేయాలని చూస్తూ గిరిజనుల ఆస్తిని కొల్లగొట్టాలని చూస్తున్నారని మరో వర్గం ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు మండలం కె.కొండాపురం గ్రామనికి చెందిన శ్రీ సీతారామ సొసైటీ సభ్యులు గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సొసైటీ అధ్యక్షురాలు లావణ్య మాట్లాడుతూ.. గుత్తేదారులు ఇచ్చే డబ్బులకు ఆశపడి అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని, సొసైటీ రిజిస్ట్రేషన్ మా సొసైటికి చేసి ఆరు నెలలు అవుతున్నా ఇసుక క్వారీని కేటాయించకుండా రెండు వారాల కిందట అక్రమ మార్గంలో సరైన పత్రాలు లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న సొసైటికి కేటాయింపులు చేశారని ఆరోపించారు. మా సంఘంపై ఉద్దేశపూర్వకంగా లేనిపోని అభాండాలు వేస్తూ ఎంక్వైరీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని, మా సొసైటికి అన్ని అర్హతలు ఉన్నా గుత్తేదారుల కనుసన్నల్లో అధికారులు పనిచేస్తూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారని, సొసైటీకి రాజీనామా చేసిన అన్ని పత్రాలు ఉన్నప్పటికీ రెండు సంఘాలలో కొనసాగుతున్నామని తప్పుడు పత్రాలు ద్వారా ఇసుక క్వారీ మాకు కాకుండా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# నేడు, రేపు మోవెంబర్ లా అల్ట్రా పరుగు

## - పురుషుల ఆరోగ్య అవగాహన కోసం వంద కిలోమీటర్ల రన్




**కాప్రా, నవంబర్ 21, (తెలంగాణ దిశ) :**హైదరాబాద్, నవంబర్ 21: రే ఆఫ్ సన్‌షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మోవెంబర్ లా అల్ట్రా' ఐదవ ఎడిషన్ శని ఆదివారాలలో జరగనుంది. క్లెర్వ్ మద్దతుతో నిర్వహించే ఈ వార్షిక కార్యక్రమం పురుషుల ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా ప్రోస్టేట్ కేన్సర్‌పై అవగాహన పెంచడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. ప్రతి నవంబర్‌లో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే 'మోవెంబర్' కార్యక్రమంలో మీసం పెంచడం, నిధుల సేకరణ, సామాజిక కార్యకలాపాల ద్వారా ఆరోగ్య చైతన్యాన్ని ప్రచారం చేస్తారు. ఈ ఏడాది కోసం రూ. 3 లక్షల విరాళాల లక్ష్యాన్ని నిర్వాహకులు నిర్ణయించారు. ఈ మొత్తం ప్రోస్టేట్ కేన్సర్ రోగులకు సాయం అందించేందుకు రే ఆఫ్ సన్‌షైన్ ఫౌండేషన్‌కు అందజేయనున్నారు. గత ఎడిషన్లలో కుటుంబ సభ్యులు, మిత్రుల సహకారంతో సుమారు రూ. 50 వేల నిధులు సేకరించడంతో పాటు 50 - 60 కిలోమీటర్ల మేర పరుగు నిర్వహించారు. ఈసారి 15 మందికి పైగా రన్నర్లు హైదరాబాద్ పెద్ద అంబర్ పేట ఓఆర్ఆర్ నుండి సూర్యాపేట వరకు మొత్తం వంద కిలోమీటర్ల దూరం పరిగెత్తేందుకు సిద్ధమయ్యారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మీసం పెంచడం, విరాళాలు అందించడం, సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మోవెంబర్ ఉద్యమానికి తోడ్పడవచ్చునని నిర్వాహకులు కోరారు. మీ సహాయం ఒకరి జీవితాన్ని మార్చగలదని వారు పిలుపు నిచ్చారు. వివరాలకు శ్రీకాంత్ తాడూరు 99491 13931, ఈ మెయిల్: %[rosf.jost@gmail.com],(mailto:rosf.jost@gmail.com%) లలో సంప్రదించండి.

# గోల్డెన్ లేడీస్ హాస్టల్ ప్రారంభం

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఏఎస్ రావునగర్, నవంబర్ 21, (తెలంగాణ దిశ) :**ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని హై టెన్షన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ లేడీస్ పిజి హాస్టల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి ఏఎస్ రావునగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కాప్రా, చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, ఎస్ఎ. రహీం హాస్టల్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులను చేపట్టాలి

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్





**కుత్బుల్లాపూర్, నవంబర్ 2, తెలంగాణ దిశ) :**జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్ - మగ్దూంనగర్ మసీదు - పైపులైన్ రోడ్డు వరకు నూతనంగా నిర్మించనున్న రోడ్డు పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మగ్దూం నగర్ మసీదు నుంచి బీరప్ప నగర్ మీదుగా పైప్ లైన్ రోడ్డు వరకు నూతనంగా చేపట్టనున్న రోడ్డు నిర్మాణం ద్వారా అవుట్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు త్వరగా గమ్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులు

## - కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్





**ఏఎస్ రావునగర్, నవంబర్ 21, (తెలంగాణ దిశ) :**విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకంగా వెలికి తీసేందుకు చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు దోహదం చేస్తాయని కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఏఎస్ రావునగర్ లోని కైజిన్ జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేశెట్టి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని సూచించారు. యువతలో ప్రశ్నించే స్వభావంతో పాటు నిజానిజాలను తార్కికంగా విశ్లేషించే అలవాటు, పరిశోధనా దృష్టి పెరగాలని ఆయన సూచించారు. సందేహం వచ్చిన ప్రతి సారీ గురువులను, పుస్తకాలను, విజ్ఞాన వనరులను ఆశ్రయించాలని కోరారు. అంగీకరించే ముందు ఆలోచించాలని, నమ్మే ముందు పరిశీలించాలన్నారు. కేవలం మార్కులు కోసం కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకునే అలవాటు కోసం చెకుముకి లాంటి పరీక్షలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలు ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో జీవించి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యజమాన్యంతో పాటు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌జేయు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్ను కార్తీక్, కార్య నిర్వాహణ కార్యదర్శిగా తుంగ కౌశిక్



గన్ను కార్తీక్, తుంగ కౌశిక్




**జనగామ, నవంబర్ 21, (తెలంగాణ దిశ) :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్‌జేయు) జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్నుకార్తీక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ పేర్కొన్నారు. పట్టణంలోని కెమిస్ట్ భవన్‌లో యూనియన్ గౌరవఅధ్యక్షుడు ఎం. శివకుమార్, గౌరవ సలహాదారుడు చీల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో కార్తీక్ కు నియామక పత్రం అందజేశారు. అదే విధంగా కార్యనిర్వాహణ కార్యదర్శిగా తుంగ కౌశిక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని, ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు పలు తీర్మాణాలు చేశారు. గతంలో ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసిన బొమ్మ గాని శ్రీకాంత్ గౌడ్ రాష్ట్ర కమిటీకి, చీల కిరణ్ కు జాతీయ కమిటీకి సిఫార్స్ చేస్తూ తీర్మానించారు.

అలాగే రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు నిర్వహిం చడంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో జిల్లా కమిటీ ముందంజలో నడిచే విధంగా పలు ప్రణాళికలు రూపొందించారు. సమావేశంలో టీఎస్‌జేయూ జిల్లా కోశాధికారి కొన్నె ఉపేందర్, టీఎస్‌జేయూ జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేశ్‌కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల ఆంజనేయులు, సహాయకార్యదర్శి పి. రాజు, కార్యవర్గ సభ్యులు కొండ శ్రీనివాస్, పి. అనిల్‌బాబు, గండు రాజు, సల్ల రవీందర్, అఫ్రోజ్, ఓంకార్, రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను బీసీ సంఘాలు వ్యతిరేకించవద్దు

## - మాజీ కౌన్సిలర్ అంకతి వెంకటరమణ



**మిర్యాలగూడ, నవంబర్ 21, (తెలంగాణ దిశ) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట పంచాయతీ ఎన్నికలకు అడ్డుపడితే నష్టపోయేది బీసీ లేనని నిడమనూరు మాజీ ఎంపీపీ, మిర్యాలగూడ మాజీ కౌన్సిలర్ అంకతి వెంకటరమణ పెరిక అన్నారు. పంచాయతీ ఎన్నికలలో బీసీలు ప్రజా ప్రతినిధులుగా 50 శాతం దాటారని గుర్తించాలన్నారు. పంచాయతీ ఎన్నికలలో పార్టీ గుర్తులు ఉండవని, కాబట్టి రిజర్వేషన్ సమస్య లేదన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎంతోమంది ఓసీలు గెలిచారని, వారికీ ఈ ఎన్నికలు ఆగినా జరిగినా ఇబ్బంది లేదన్నారు. ఇక ఎస్ సి, ఎస్ టిలకు రాజ్యాంగ బద్ధంగా వారి పదవులు వారికి ఉన్నాయన్నారు. ఇక మిగిలింది బీసీలేనని అన్నారు. స్థానిక ఎన్నికలలో 50 శాతం దాటి గెలుస్తున్న బీసీలను 42 శాతం రిజర్వేషన్ పోరాటంతో బీసీ సంఘాలు ఎందుకు అడ్డుకుంటారని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎన్నికలకు ఏ రిజర్వేషన్ ఉన్నా ఎన్నికలు నిర్వహించాలని, బీసీ మాజీ ప్రజా ప్రతినిధిగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వానికి తన పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

# వెనిజులా తీరం వెంబడి అమెరికా బాంబర్ల చక్కర్లు..!

కరాకస్: అమెరికా, వెనిజులా మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. రెండు అమెరికా %దీ%-52 బాంబర్లు కరేబియన్ సముద్రంలో వెనిజులా తీరం వెంబడి ప్రయాణించాయి. ఇటీవలి వారాల్లో అమెరికా సైనిక విమానాలు ఈ ప్రాంతంలో శక్తి ప్రదర్శన చేయడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న వైరాన్ని మరింత పెంచింది. విమాన కదలికలను ట్రాక్ చేసే వెబ్‌సైట్ 'ఫ్లైట్ రాడార్ 24' డేటా ప్రకారం, ఈ రెండు బాంబర్లు వెనిజులా తీరానికి సమాంతరంగా ప్రయాణించాయి. ఆ తర్వాత రాజధాని కరాకస్‌కు ఈశాన్య దిశలో కాసేపు చక్కర్లు కొట్టి, తిరిగి తీరం వెంబడి ప్రయాణిస్తూ ఉత్తర దిశగా సముద్రంలోకి వెళ్లిపోయాయి. అక్టోబర్ మధ్య నుంచి అమెరికా సైనిక విమానాలు వెనిజులా సమీపంలో ప్రయాణించడం ఇది నాలుగోసారి. గతంలో ఒకసారి %దీ%-52, రెండుసార్లు బాంబర్లు ఇలాంటి విన్యాసాలు చేశాయి. ఈ ప్రాంతంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సైనిక చర్యలు చేపడుతున్నామని వాషింగ్టన్ చెబుతోంది. ఇందులో భాగంగానే యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ యుద్ధనౌక బృందాన్ని లాటిన్ అమెరికాకు పంపింది. ప్యూర్టోరికోలో -35 స్టెల్త్ యుద్ధ విమానాలను, కరేబియన్ సముద్రంలో ఆరు నౌకాదళ నౌకలను మోహరించింది. సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు డ్రగ్స్ రవాణా చేస్తున్నాయనే ఆరోపణలతో 17నౌకలపై దాడులు చేశామని, ఈ దాడుల్లో 67 మంది మరణించారని అమెరికా పేర్కొంది.

# సంపాదకీయం

## అజమాయిషీ లేని ఆకాశమే ఎజెండా!

చల్లపల్లి స్వరూపరాణి 'మంకెన పువ్వు' నుంచి 'అల్లిక' వరకు మనిషిని ప్రతిష్టించుకోవల్సిన అవసరాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. పురుషాహంకారాన్ని, కులాధిపత్యాన్ని ప్రశ్నిస్తూనే దేశీయ ఫాసిజాన్ని కడిగి పారేస్తున్నారు. ఆమె కవిత్వం నిండా కుట్రల ప్రతిబింబాల పరావర్తనాలు చిత్రీకరణ ఉంది. తొలి దళిత స్త్రీవాద కవయత్రిగా స్వరూపరాణి ప్రయాణం మూడు దశాబ్దాల కాలానికి చేరుకుంది. వాస్తవిక దృష్టితో పాటు కవిత్వంలో కళాత్మకత ఉంటుంది. దళితన వాడల, బహుజన జనాల మానసిక సంఘర్షణ, ఉద్యమ స్ఫూర్తి, చైతన్యపు జాడలు, మనువు మాటల పట్ల ధిక్కారం, మత రాజకీయాల పట్ల నిరసన కనిపిస్తాయి. మూడు కవితా సంపుటాల్లోను ఆమె స్వరంలో అచ్చంగా పల్లెటూరి దళిత బహుజన ఆత్మ కనిపిస్తుంది. మనం అనుకునే నాగరిక భాషలో కవిత్వం చెప్పాలనే నియమం ఆమెకి లేదు. మూలాలను గుర్తుచేసే కవిత్వం ఆమెది. గుండెల్ని కదిలించే వాక్యం ఆమెది. గంపెడు చీకట్లను చూపిస్తూనే, వెలుగు దారుల్లో నడిపిస్తుంది. కుల కవచ కుండలాలను నిలదీస్తుంది. అమ్మ చీర కొంగును అక్షరంగా ప్రకటించిన స్వరూప రాణికి వెలుతురు నాటే ధైర్యం ఉంది. ఊపిరి నింపే ఆదిమాగానం స్వరూపారాణి కవిత్వం. నిద్ర లేపే వేకువ పిట్టచప్పుడు ఆమె అక్షరాలకి ఉంది. 21వ శతాబ్దంలో ప్రపంచం వేగంగా కదులుతోంది. సాంకేతికత పరుగులు తీస్తోంది. ప్రపంచం మరీ చిన్నది అయిపోయింది. కానీ, మనుషులు వెనక్కి వెళు న్నారు. ఆలోచనల్లో అపసవ్యత ప్రవేశించింది. మరీ ముఖ్యంగా యువతరం ఆలోచనలు కురచవైపోయాయి. నమ్మకాల చుట్టూ తిరుగుతున్నాయి. మతాలను మనసులోకి ఎక్కించుకున్నారు. సనాతనం దారి తప్పింది. పాలకులకు మతం మత్తు మందయింది. అది అంతటా వ్యాపిస్తుంది. జనం చర్చిలో నిండిపోతున్నారు. మసీదుల్లో గుంపులు కడుతున్నారు. గుడి లోపల, బయట తిరుగుతున్నారు. భక్తి తీవ్రస్థాయిలో పెరిగింది. సంస్కారం, మానవత్వం విషయంలో మాత్రం వెనుకడుగే ఉ ంది. అన్నింటా ఒక నియంత్రణ నడుస్తోంది. సనాతనం కాపలా కాస్తోంది. ఒక చీకటి రుతువు వ్యాపిస్తోంది. తిండి మీద నిఘా, కట్టుకునే బట్ట మీద నిఘా, భక్తి మీద నిఘా, చదువు మీద నిఘా. అంతా రామమయం అంటూనే నిఘా మయంగా ఉ ంది. ఇలాంటివి అన్నీ స్వరూప రాణి గుండెల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్న సమయంలో కవిత్వంగా రూపం మార్చుకున్నాయి. అంబేద్కర్ తాత్వికత, పూలే ఆలోచనలు, బుద్ధుని మార్గం ఆమె కవిత్వానికి నీడలుగా చెప్పవచ్చు. చల్లపల్లి స్వరూపరాణి: స్వరూప రాణి మూడు కవిత్వ సంపుటాలని పరిశీలించి నప్పుడు ఆమె అజమాయిషీ లేని ఆకాశాన్ని కోరుతోంది, కాదుబీ ఆజ్ఞాపిస్తోంది అని స్పష్టంగా చెప్పవచ్చు. ఆమె స్వరంలో చెంచిత వినిపిస్తుంది, ఆమె కవితలో నల్ల చీమల కవాతు కనిపిస్తుంది. ఎవరైనా ఏం కోరుకుంటారు ఏమి ఆశిస్తారు పిడికెడు స్వేచ్ఛ, మనుషుల సమూహంలో ఏకత్వం, మనిషికి మనిషికి మధ్య వంతెనలు లేని కలయిక ా ఆమె కవిత్వం నిండా ఇదే ఎజెండా ఉంది. పునాది నుంచి మాట్లాడుతుంది. దళిత గొంతు కుల సవారి చేసే వాక్యం రాసింది. హృదయంలో ఆత్మాభిమానం, రక్తంలో ధిక్కారనాదం స్వరూపారాణికి పచ్చడితో పెట్టిన విద్య. ఆమె కవిత్వంలో మూడు కోణాలు ఉన్నాయి. ఆమెది దళిత బహుజన స్త్రీ ముప్పేట ముడితో అల్లిక చేసిన కవిత్వం. సాఫీగా సాగిపోయే వాక్యాలు, శిల్పం మీద పట్టు, సువిశాలపు వాకిలి కోరుకునే విశాలమైన పరిధి, పొడిగింపబడుతున్న పరాధీనతను కత్తిరించే పదును ఆమె సొంతం. మంకెన పూవు కవితా సంపుటిలో 'ఊళ్లో వాళ్ళందరికీ మా నాన్న లోకువైతే ఆయనకి మా అమ్మ లోకువ' ఈ ఒక్క వాక్యం ద్వారా రెండు అస్తిత్వవాద ఉద్యమాల్ని చెప్పగలిగింది. తన మూడు కవితా సంపుటాల్లోనూ అమ్మని గొప్పగా ఆవిష్కరించింది. ఆమె కవిత్వంలో అప్పటినుంచి ఇప్పటివరకు సమకాలీన సంఘటనల మీద రాసినవన్నీ కూడా ఆమె వేదనతో పాటూ, తక్షణ స్పందనను, నిరసనను తెలియజేస్తాయి. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఆమె స్పందించారు. యుద్ధ వ్యతిరేకంగా నినదించారు. స్త్రీల అణచివేతను ప్రశ్నించారు. ఆహార నిషేధం మీద మాట్లాడారు. పసి పిల్లల మీద జరిగే అకృత్యాలు, దళితుల మీద జరిగే దాడులు, మైనారిటీల మీద జరిగే దాడులను నిలదీశారు. బెంగళూరులో ముస్కాన్ అనే యువత మీద జరిగిన దాడికి 'హిజాబ్ నా మ్యాగ్నాకార్టా' అంటూ శూలపు ముఖాలను హెచ్చరించారు. ఆదివాసిని బొడ్రాయిగా చిత్రీకరించారు. నేలకి తొలిచూపుల బిడ్డ అంటూ హత్తుకున్నారు. మనిషి రక్తం రుచి మరిగిన దేశభక్తిని గుర్తించమంటున్నారు. అధర్మం నాలుగు పాదాల మీద నిలబడి ఆవులిస్తుంది, నాలుగు కాళ్లగొడ్డు దేశ పటం మీద అడ్డంగా పొణుకొని ఉందిఇ లాంటి వాక్యాలు ఆమె కవిత్వ శక్తిని నిరూపిస్తాయి. నల్లమల విధ్వంసాన్ని గానం చేస్తున్నారు. జీవం నిండిన నల్ల చలవ పందిరిగా నల్లమలను చెప్పడం ఆమెలోని కళాతత్వం కనిపిస్తుంది. అలాగే జాతర్లలోను, తిరునాళ్లలోనూ, ఉత్సవాల్లోనూ, సంక్రాంతి సంబరాల్లోనూ ఆడపిల్ల ఒంటి వాసన కోసం, దేహ ప్రదర్శనను తిలకించడం కోసం, మగ మర్యాదస్తులందరూ చుట్టుముట్టి చప్పట్లు కొట్టే విన్యాసాన్ని అసహ్యించుకున్నారు. ఆమె తన కొన్ని వ్యక్తిగత అనుభూతులను కూడా మంచి కవిత్వంగా మలిచారు. నాన్ననీ, తాతని, అమ్మని, హాస్టల్‌ని, మిత్రురాలని, పుస్తకాన్ని హృదయంలోకి తీసుకున్నారు. దేశ దేశాల నల్ల చీమలు, బొడ్రాయి, మామిడిపళ్ళ రక్తం, వెలి గిన్నె, చందమామను సిబ్బిరేకుతో పోల్చడం, అలగా జెండర్, జ్ఞాపకాల చూరు, బఫెలో నేషనలిజం, చెరువుని సహారా ఎడారిగా చెప్పడం, మాకు నీరంటే హెచ్‌టుఓ మాత్రమే కాదు, ఒక మహా ఉ ద్యమం మహద్ చెరువు పోరాటం ఇట్లాంటివన్నీ కవిత్వాభి మానులను ఆకట్టుకుంటాయి. స్వరూప రాణి విత్తనాలు లాంటి అక్షరాలను చల్లుతోంది. అక్షరాలకు నెత్తురుని తాపుతో ంది. విత్తనం మొలకెత్తుతుంది. కొమ్మవుతుంది. పూలు పూసి కాయలు కాస్తుంది. వ్యాపిస్తుంది. గాలి నిండా ప్రతిధ్వనిస్తుంది. పదునైన వ్యంగ్యం, తీవ్రమైన అధిక్షేపం చాలా సులువుగా వాక్యాల్లో ప్రవహిస్తాయి. మొదటి రెండు కవితా సంపుటల్లోనూ వాక్యాలు కాస్త వదులుగా అనిపిస్తున్నా, వాక్యంలోని తీవ్రత, స్పష్టత మనల్ని చదివింపజేస్తాయి. 'అల్లిక'తో ఆమె కవిత్వం అల్లిక మరింత చిక్కబడింది. మంకెన పూవు, వేకువపిట్ట, అల్లిక మూడింటి మార్గం, సారం ఒక్కటే!

# సంక్షోభంలో అమెరికా విమానయాన రంగం..!



- ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల కొరతతో వందలాది విమానాల రద్దు
- రద్దీ ప్రాంతాల్లో 10 శాతం సర్వీసులు తగ్గించాలని ఎఫ్ఏఏ ఆదేశం
- అమెరికన్, డెల్టా, సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ భారీగా సర్వీసుల కోత
- ప్రధాన విమానాశ్రయాల్లో గంటల తరబడి విమానాల ఆలస్యం..!

వాషింగ్టన్ : అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావం విమానయాన రంగంపై తీవ్రంగా పడింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరగడంతో దేశవ్యాప్తంగా వందలాది వి మానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తమ ప్రయాణాల ను రీ షెడ్యూల్ చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా దేశంలోని రద్దీ ఎక్కువగా ఉండే 40 ప్రాంతాల్లో విమాన సర్వీసులను 10 శాతం వరకు తగ్గించాలని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ విమానయాన సంస్థలను ఆదేశిం చింది. ఈ నేపథ్యంలో 750కి పైగా విమాన సర్వీసులను ముందుగానే రద్దు చేసినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌అవేర్ వెల్లడించింది. ప్రముఖ విమానయాన సంస్థ అమెరికన్ ఎయిర్‌లైన్స్ రోజుకు 220 విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించగా, డెల్టా ఎయిర్‌లైన్స్ 170 సర్వీసులను, సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ 100 సర్వీసులను నిలిపి వేసినట్లు తెలిపాయి. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, విమానాశ్రయ భద్రతా సిబ్బంది సహా వేలాది మంది కీలకఉద్యోగులకు జీతాలు అందడం లేదు. దీంతో సిబ్బంది కొరత ఏర్పడింది. చాలామంది అనారోగ్య కారణాలతో సెలవులు పెడుతు ండటంతో ఏటీసీ సేవలకు అంతరాయం కలుగుతోంది. ఇప్పటికే 6,400కు పైగా విమానాలు ఆలస్యంగా నడవగా, 200 సర్వీసులు రద్దయ్యాయి. బోస్టన్, నెవార్క్ విమానాశ్రయాల్లో ప్రయాణికులు రెండు గంటలకు పైగా, షికాగో, వాషింగ్టన్ ఎయిర్‌పోర్టుల్లో గంట కుపైగా వేచి చూడాల్సి వచ్చింది. "ఏదైనా ప్రమాదం జరిగిన త ర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందే మేల్కోవడం మంచిదని భావిస్తున్నాం. పరిస్థితులు దిగజారకముందే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం" అని ఎఫ్ఏఏ అడ్మినిస్ట్రేటర్ బ్రయాన్ బెడ్‌ఫోర్డ్ తెలిపారు. కొన్ని వారాల్లో థ్యాంక్స్‌గివింగ్ సెలవులు రానున్న నేపథ్యంలో ప్రయాణాల రద్దీ మరింత పెరగనుంది. ఈ సమయంలో విమానాల రద్దు ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయనుంది. అట్లాంటా, డెన్వర్, చికాగో, హ్యూస్టన్, లాస్ ఏంజిల్స్ వంటి ప్రధాన విమానాశ్రయాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉండనుంది. అయితే, విమాన ప్రయాణాలు సురక్షితమేనని, ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రవాణా శాఖ కార్యదర్శి సీన్ డఫీ భరోసా ఇచ్చారు. కాగా, తన 35 ఏళ్ల సర్వీసులో ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని, ప్రభుత్వ షట్‌డౌన్‌ల విషయంలో ఇది ఒక కొత్త అనుభవమని బెడ్‌ఫోర్డ్ వ్యాఖ్యానించారు.



# ఏదీ ప్రయాణ భద్రత?

**ఇటీవల తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు మన రవాణా వ్యవస్థలోని లోపాలను బట్టబయలు చేస్తున్నాయి. రహదారి భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. ఉద్యోగం, ఉపాధి, పరామర్శ, సందర్శన తదితర అవసరాలకు ప్రయాణాలు చేయడం ఏ ఒక్కరికైనా తప్పనిసరి. ఇలా ప్రయాణమై సాగే వాళ్లు భద్రంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలి. అందుకు తగ్గట్టుగా రహదారులు, వాహనాలు, రవాణా వ్యవస్థ సన్నద్ధమై ఉండాలి. కానీ, ఏం జరుగుతోంది మనదేశంలో? ప్రపంచంలోని వాహనాల్లో మనదేశంలో ఉన్నవి ఒక్క శాతం కాగా, రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్న వారి సంఖ్య మాత్రం 11 శాతం! మన రోడ్డు భద్రతా వ్యవస్థలోని లోపాలను, ప్రమాణాల్లోని డొల్లతనాన్ని ఈ లెక్క వెల్లడి చేస్తోంది.**

దేశంలో ఏటా దాదాపు 5 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగి,2 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గాయపడ్డవారి సంఖ్యదీనికి రెట్టింపు ఉంటుంది. ఈ ప్రమాదాల్లో 70 శాతం అ తివేగంవల్లే సంభవిస్తున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. రాంగ్‌రూట్లో నడపటం, మద్యం సేవించి నడపటం వంటి కార ణాలు తరువాతి వరుసలో ఉన్నాయి. ప్రమాదాల్లో అత్యధిక భాగం జాతీయ రహదా రుల మీదనే జరుగుతున్నాయి. ఎక్కడ, ఎందుకు, ఏ సమయంలో, ఏ పరిస్థితుల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యో సంబంధిత శాఖల వద్ద స్పష్టమైన గణాంకాలూ, సోదాహరణ మైన వివరాలూ ఉన్నప్పటికీ- వాటి నివారణకు తీసుకుంటున్న చర్యలే ప్రశ్నార్థకం! ప్రయాణాలకు వీలుగా రహదారులను భద్రంగా ఉంచటం, వేగ నియంత్రణ, వాహనాల స్థితిపై తనిఖీ, ప్రమాణాల పాటింపువంటి చర్యలను పటిష్టవంతంగా అమలు చేస్తే-ఇన్ని ప్ర మాదాలు జరిగి ఉండేవి కావు. ఈ మధ్య జరిగిన ప్రమాదాల్లోనే పాలకుల తరపున అనేక డొల్లతనాలు, నిర్లక్ష్యాలూ బయటపడ్డాయి. ప్రయివేటు బస్సులు నడపటంలో ప్రమాణాలకు నీళ్లొదలటం స్పష్టంగా కనిపిస్తోంది. వేగంపై నియంత్రణ లేకపోవటం, సిట్టింగ్ ప్రయాణ అనుమతులున్న బస్సులను స్లీపరు కోచ్‌లుగా మార్చటం, భద్రతా పద్ధతులను పట్టించుకోకపోవటం, డ్రైవర్లకు సరైన శిక్షణ, నిర్వహణపై అవగా హన లేకపోవటం పెను ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రజారవాణాను ప్రయివేటు వ్యక్తుల చేతిలో పెట్టటంతోనే ప్రయాణ భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొంది. ప్రమాదాలను నివారించాలంటే ఈ అంశాలపై తప్పకుండా చర్చించాలి. సరైన ప్రమాణాలను, పద్ధతులను ఆచరించాలి.

పాలకులు జాతీయ రహదారులను ఆదాయ వనరులుగా ఉపయోగించుకోవటంపై చూపుతున్నంత శ్రద్ధ-వాటిని భద్రతా మార్గాలుగా మలచటంపై కనపరచటం లేదు. హైవేలు అంతటా నెలకొల్పిన టోల్‌ప్లాజాలు ఏటా వేలాది కోట్ల రూపాయలను వాహనదారుల నుంచి ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం జాతీయరహదారిపై రూపాయి పెట్టుబడి పెట్టి, రూ.3.31ల ఆదాయాన్నిఆర్జిస్తోంది. అంటే పెట్టుబడికి మూడింత లు పైగానే రాబడిని పొందుతోంది. కానీ, రహదారి భద్రతపై చూపుతున్న శ్రద్ధ, పెడుతున్న ఖర్చూ అంతంతమాత్రంగానే ఉంది.

ఆదాయంలో అత్యధిక భాగాన్ని రిలయన్స్ వంటి కార్పొరేట్ల ఖజానాలోకి ప్రవహించే విధంగానే హైవేల నిర్వహణ సాగుతోంది.

భద్రమైన రహదారులు, సురక్షితమైన ప్రయాణం ఒక దేశ అభివృద్ధికి అచ్చమైన కొలమానం. ప్రపంచంలో జరిగే ప్రమాదాల్లో నూటికి 18మనదగ్గరే జరుగుతున్నందున - మనదేశ రవాణా వ్యవస్థ ఇంకా అస్తవ్యస్త దేశాల సరసనే ఉంది.

లాభాలే పరమార్ధంగా సాగే ప్రైవేటు రవాణా వ్యవస్థ భద్రతకు ఇచ్చేప్రాధాన్యం అంతంతమా త్రంగానే ఉంటుంది.రైల్వేల్లో అయినా, రోడ్డురవాణాలో అయినా-నైపుణ్యమూ, నాణ్యతా ఉన్న సిబ్బంది సేవలు అవసరమవు తాయి. కీలకమైన విభాగాల్లో శాశ్వత ఉద్యోగులను నియమించకుండా ప్రయివేటు, కాంట్రాక్టు సేవలకు వదిలేయటం అంటే భద్రతకు భరోసా లేనట్టే లెక్క! కాలం చెల్లిన వాహనాలను రోడ్డెక్కకుండా చేయడం, ఉన్న వాహనాల కండిషన్‌పై నిరంతర తనిఖీలు జరపటం తక్షణ అవసరం. రాజకీయ జోక్యాలతోనూ, ఇతరత్రా కారణాలతోనూ ప్రైవేటు ట్రావెల్స్ పట్ల ఉదాసీనత ప్రదర్శించటాన్ని మానుకోవాలి. భద్రమైన ప్రయాణం ప్రతి ఒక్కరి హక్కు. దానిని కాపాడే బాధ్యత ప్రభుత్వానిది!

# వీసా కలకలం..!

విదేశాలకు చెందిన నిపుణులకు అమెరికా జారీ చేసే హెచ్1బి వీసా ఫీజును ఎకాయికిన లక్ష డాలర్లకు (రూ.88 లక్షలు) పెంచుతూ ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ప్రపంచంలో పెను సంచలనం రేపగా, ఆ మర్నాడే నష్ట నివారణా చర్యగా పెంచిన రుసుం కొత్త దరఖాస్తులకు మాత్రమేనని, ఒకేసారి చెల్లించేదని యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్, వైట్ హౌస్ వేర్వేరుగా వివరణలిచ్చాయి. స్థానిక అమెరికన్లకే ఉద్యోగాలనే కుహనా జాతీయ వాదాన్ని ప్రజల్లో రేగ్గొట్టి అధికారంలోకొచ్చిన ట్రంప్, వచ్చింది మొదలు ప్రతీకార, కక్ష పూరిత, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం చూస్తున్నదే. ప్రస్తుత హెచ్1బి వీసాల ఫీజు పెంపు ఆ కోవలోకే వస్తుంది. ఇప్పటి వరకు సదరు వీసాకయ్యే ఫీజు 2 వేల డాలర్ల నుంచి 5 వేల డాలర్ల వరకు ఉంది. ఒకేసారి లక్ష డాలర్లకు పెంచడం వలన అమెరికాలో విదేశీ నిపుణులపై ఆధారపడ్డ కంపెనీలు అనివార్యంగా తమ దగ్గర పని చేస్తున్న వారిని ఇంటికి సాగనంపే పనైనా చేయాలి. లేదంటే నిర్ణయించిన ఫీజునైనా చెల్లించాలి. అదీ కాకపోతే అమెరికన్లను ఉద్యోగానికి పెట్టుకోవాలి. దీని వలన అమెరికా కంపెనీలపై పడే అదనపు భారం 14 బిలియన్ డాలర్లు (రూ.1.23 లక్షల కోట్లు) అని అంచనా. ఆ భారాన్ని కంపెనీలు మోయకుంటే అమెరికాలో ఉద్యోగం సంపాదించి నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని కలలు కనే భారత్, ఇతర దేశాల యువత కలలు చెదిరిపోతాయి. వాస్తవానికి విదేశాల్లోని నిపుణులను తక్కువ వేతనాలపై నియమించుకొని అక్కడి కంపెనీలు దోపిడీ చేసుకొనేందుకు వీలుగా అమెరికా హెచ్1బి వీసాలను ప్రవేశపెట్టింది. అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా వంటి సంస్థలు బాగా లబ్ధి పొందాయి కూడా. కాగా విదేశాల నుంచి తమ దేశానికి వస్తున్న వారు తమ ఉద్యోగాలను, ఉపాధిని కబ్జా చేసి, తమకు దక్కాల్సిన అవకాశాలను తన్నుకుపోతున్నారని కొన్నేళ్లుగా అమెరికన్లలో అసంతృప్తి నెలకొంది. దాన్ని ట్రంప్ ఎన్నికల్లో రాజకీయంగా క్యాష్ చేసుకున్నారు. యువతకు ఇచ్చిన హామీ అమలులో భాగంగా హెచ్1బి వీసాల ఫీజు భారీగా పెంచి తద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలిచ్చి సంతృప్తి పర్చాలన్నది ట్రంప్ పన్నాగం. ఇదొక్కటే హెచ్1బి వీసాల రుసుం పెంపునకు కారణం కాదు. తన వాణిజ్య ప్రయోజనాల కోసం కూడా. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన అమెరికాను తాత్కాలికంగానైనా బయట పడేసేందుకు ఇటువంటి దుర్మార్గపు దారులు ఎంచుకున్నారు. దానితోపాటు తన దారికి రాని దేశాలపై ఒత్తిడి పెంచడానికి, బలవంతపెట్టి తన దారికి తెచ్చుకోడానికి, లొంగదీసుకునే వ్యూహం సైతం ఇమిడి ఉంది. ఇప్పటికే అమెరికాలోకి వచ్చే వస్తువుల దిగుమతులపై కొన్ని రెట్ల సుంకాల విధింపు చూస్తున్నదే. కొందరికి కొన్ని సడలింపులు, కాల పరిమితులు ఇచ్చినా అంతిమంగా పలు దేశాలపై తన పెత్తనాన్ని బిగించేందుకు, తనను సవాల్ చేస్తున్న చైనా, ఇతర దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించి ఇబ్బంది పెట్టడానికి ట్రంప్ తన అమ్ములపొదిలో నుంచి ఒక్కొక్కటిగా 'ఆయుధాల'ను ప్రయోగిస్తున్నారన్నది అసలు సిసలైన వాస్తవం.

తాజాగా ట్రంప్ తీసుకున్న వీసా రుసుం పెంపు నిర్ణయం భారతదేశానికి, అమెరికా కంపెనీల్లో కొలువు చేస్తున్న, కొత్తగా కొలువులు దక్కించుకోవాలని ఉబలాటపడుతున్న వారికి నష్టదాయకంగా తయారైంది. వారి కుటుంబాల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. హెచ్1బి వీసాదారుల్లో 71 శాతం మంది మన దేశస్థులే. ఇరవై నాలుగ్గంటలలోనే కొత్త రుసుం అమల్లోకి రావడంతో వేలాది మంది యువత దిక్కుతోచని స్థితికి లోనైంది. మన విదేశాంగ శాఖ కనబర్చిన ప్రతిస్పందన యువతకు ఆశాజనకంగా లేదు. అమెరికా నిర్ణయాన్ని గట్టిగా ప్రతిఘటించాల్సిన ఈ సమయంలో మోడీ స్వదేశీ వస్తువులు, స్వావలంబన మాటలు



చెప్పడం దారుణం. అమెరికా భారతదేశ వస్తువుల దిగుమతులపై సుంకాలు వేసిన సందర్భంలోనూ మోడీ సర్కార్ ఇలాగే తటపటాయింపు ధోరణిని అవలంబించింది. ట్రంప్- ప్రధాని మోడీ ఫోన్‌లో తరచూ 'హాయ్' చెప్పుకుంటారని, పరస్పరం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటారని అమిత ప్రచారం సాగుతున్న దశలో హెచ్1 బి వీసాల ఫీజు తగ్గింపుపై మోడీ ఎందుకు ట్రంప్‌పై ఒత్తిడి చేయలేకపోతున్నారో ఆయన చెబితేనే తెలుస్తుంది. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు సహా పలు అంశాలపై వచ్చే నెలలో మోడీ, ట్రంప్ మధ్య కీలక సమావేశం ఉంటుందంటున్నారు. ఆ సమావేశంలో అమెరికా, ట్రంప్ పెట్టే ఒత్తిళ్లకు, బెదిరింపులకు భారత ప్రభుత్వం, ప్రధాని లొంగకుండా భారత దేశ ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు పూచీ పడాలి.

# ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పునీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు. జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పుశాతం) అత్యధికంగా ఉండే సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడం లోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.


# స్లిమ్‌గా..స్టైలిష్‌గా..

ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్



విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.

# అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %- 7 -% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఇలా చేస్తే చాలు..: ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది.

ఎన్నో లాభాలు..: 4-7-8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయులను తగ్గించడంలో '4-7-8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4-7-8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4-7-8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయులు పెరుగుతాయి. దీంతో ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి. ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4-7-8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.



# పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.

ఒత్తిడిని తగ్గించుకోవాలి..: పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి.

అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్లు సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.

ఈ ఆహారాలను తినాలి..: సరైన ఆహారం తీసుకుంటూ డైట్ పాటిస్తే షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూసుకోవచ్చు. శరీరంలో వాపులు కూడా తగ్గుతాయి. హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత సహజంగానే చాలా మందిలో అధికంగా ఉంటుంది. అందువల్ల ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను షుగర్ తక్కువగా ఉండే ఆహారాలను, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాలి. తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ ఉండే ఆహారాలను తినాలి. ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తినాలి. రీఫైన్ చేయబడిన ఆహారాలను తినడం మానేయాలి. దీంతో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గుతారు. డయాబెటిస్ రాకుండా ఉంటుంది. పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడవచ్చు.

ప్రోటీన్లు ముఖ్యం..: ప్రోటీన్లు ఎక్కువగా ఉండే కోడిగుడ్లు, తోఫు, పప్పు దినుసులను, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాడో, నట్స్, సీడ్స్, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే పీసీవోఎస్ ఉన్న మహిళలకు మేలు జరుగుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం మానేయాలి. ఖర్జూరాలను తినవచ్చు. పాలకూర,పియర్స్ పండ్లు, నారింజ వంటి వాటిని తింటుండాలి. పాలు, పాలఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇలా ఆహారంలో పలు మార్పులుచేసుకుంటూ రోజూ వ్యాయామం చేస్తూ అన్ని జాగ్రత్తలను పాటించడంతోపాటు డాక్టర్లు ఇచ్చినమందులను క్రమం తప్పకుండా వాడుతుంటే పీసీవోఎస్ సమస్య నుంచి మహిళలు సులభంగా బయట పడతారు. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

## ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

# రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!

దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది.ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలాచేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగు తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..: ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు.



పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

వాపులు, నొప్పులు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# పాపం... శ్యామలేనా.. మిగిలింది



**విజయవాడ,తెలంగాణ దిశ :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పార్టీకి దూరమయ్యారు. 2024 ఎన్నికల్లో ఓటమి ఎదురైన తరువాత సినీ నటుడు అలీ తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని తేల్చేశారు. ఎన్నికలకు ముందే వైసిపి తో తనకు సంబంధం లేదన్నట్టు స్వచ్ఛందంగా తప్పుకున్నారు మంచు మోహన్ బాబు. అయితే నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళి మాత్రం కాస్త యాక్టివ్గానే ఉండేవారు. వైసీపీలో క్రియాశీలకంగా పని చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ వైసీపీ హయాంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కు సంబంధించి కేసు మెడకు చుట్టుకుంది. చాలా రోజులు పాటు పోసాని జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ ప్రభావం ఆయన ఆరోగ్యం పై కూడా చూపింది. దీంతో వైసీపీలో క్రియాశీలకంగా ఉండడాన్ని తగ్గించేశారు పోసాని. అయితే ఇప్పుడు సినీ పరిశ్రమ నుంచి ఉన్నది కేవలం మాజీ మంత్రి రోజా మాత్రమే. అయితే తాజాగా ఆమెకు సినీ యాంకర్ శ్యామల తోడైంది. ప్రస్తుతం ఆమె సైతం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.మొన్న ఆ మధ్యన కర్నూలు బస్సు ఘటన జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి దిగింది. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ ద్విచక్ర వాహనదారుడు ఇందుకు కారణం అని తేలింది. అయితే సదరు యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగడం వల్లే ఆ ఘటనకు కారణమయ్యాడని యాంకర్ శ్యామల ఆరోపించారు. అయితే సదరు యువకుడు మద్యం దుకాణంలో మద్యాన్ని కొనుగోలు చేసిన సీసీ ఫుటేజీ బయటకు వచ్చింది. కేవలం ప్రభుత్వం పై విమర్శలు చేసేందుకే శ్యామల ఆతరహా ఆరోపణలు చేసినట్టు తేలింది. దీంతో కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్ననే పోలీస్ స్టేషన్కు వెళ్లారు శ్యామల. వెంట కర్నూలు వైసీపీ నేతలు ఉన్నారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఆ పార్టీకి క్రమేపి దూరమయ్యారు. కమెడియన్ అలీ లాంటి వ్యక్తులు సినీ పరిశ్రమలో ఇబ్బంది పడినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఆయన కంటూ ప్రత్యేక గుర్తింపు సినీ పరిశ్రమలో ఉండడంతో నిలదొక్కుకున్నారు.


మోహన్ బాబు సైతం ఏ పార్టీతో కలవకుండా తన పని తాను చేసుకుంటున్నారు. పోసాని కృష్ణ మురళి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. కానీ యాంకర్ శ్యామల మాత్రం తిరిగి బుల్లితెరపై కనిపించడమే మానేశారు. అయితే ఆమె రాజకీయాలు చేసిన తర్వాత వృత్తిపరంగా పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. అందుకే నెలకు 3 లక్షల రూపాయల వేతనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మారిపోయారు అన్న వార్తలు వచ్చాయి. కానీ బుల్లితెరపై యాంకరింగ్ అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

సేఫ్ జోన్ లో సీనియర్లు...: ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో దూసుకుపోతోంది. అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మరోవైపు విశాఖకు భారీ ఐటి సంస్థలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం పరిశ్రమలను ఏర్పాటు చేస్తోంది. అయితే ఏ చిన్న లోపం వెలుగు చూసినా దానిని హైలెట్ చేస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రజా పోరాటాలకు దూరంగా.. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారానికి దగ్గరగా ఉంటుంది ఆ పార్టీ. అయితే ఇప్పుడు అంతా సోషల్ మీడియా యుగం. ప్రజలకు ఇట్టే నిజాలు తెలిసిపోతున్నాయి. ఇటువంటి సమయంలో స్ట్రాటజీలు మార్చాలి. కానీ వైసీపీ పాత చింతకాయ వాసన మాదిరిగా.. అదే ధోరణితో ముందుకు సాగుతోంది. అయితే ఇప్పుడు అరెస్టులు అంటూ గగ్గోలు పెడుతోంది. ఒకసారి అరెస్టుల తీరు చూస్తుంటే ఇట్టే అర్థం అవుతుంది. ధర్మాన ప్రసాదరావు జోలికి వెళ్లారా? బొత్స సత్యనారాయణ పై కేసులు నమోదు చేశారా? ఒకసారి కేసుల నమోదు.. అరెస్టులు జరుగుతున్న నేతల ట్రాక్ రికార్డును చూస్తే ఇట్టే అర్థమయిపోతుంది.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. కల్తీ మద్యం కేసులో ఆయనను అరెస్టు చేశారు. వాస్తవానికి జోగి రమేష్ పై నమోదు చేసేందుకు చాలా కేసులు ఉన్నాయి. అరెస్టు చేసేందుకు అవసరమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం తో పాటు నవ్యాంధ్రప్రదేశ్లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు చంద్రబాబు. సీనియర్ మోస్ట్ లీడర్ కూడా.ఇంటిపై దాడికి ప్రయత్నించారు జోగి రమేష్. అప్పట్లో అది సంచలనమే. టిడిపి శ్రేణులు రక్తం మరిగింది. అధికార మదంతో నాడు జోగి రమేష్ ఆ ప్రయత్నం చేశారు. దానికి ఏం చేయాలి? అధికారంలోకి వచ్చిన వెంటనే జోగి రమేష్ ను అరెస్టు చేయాలి. ఆ ఛాన్స్ వచ్చింది కూడా.. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. అయితే ప్రభుత్వం ఇదే ఉదాసీనతతో ఉంటుందని భావించిన జోగి రమేష్.. కల్తీ మద్యంతో చెడ్డ పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. అలా ప్రయత్నం చేసే క్రమంలో ప్రధాన నిందితుడే తమను జోగి రమేష్ ప్రోత్సహించాడని బయట పెట్టేశారు. అంటే ఇప్పుడు అరెస్టు జరిగింది కొత్త కేసులో మాత్రమే. పాత కేసులను తిరగ దోడలేదు. కేవలం కొత్త కేసులో మాత్రమే జోగి రమేష్ను అరెస్టు చేశారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూడా అలానే జరిగింది. ఆయన దూకుడు తనం తెలియంది కాదు. పద్ధతి లేకుండా మాట్లాడేవారు. చంద్రబాబు వయసు లెక్క చేయకుండా నూటికి ఎంత వస్తే అంత మాట అనేవారు. సాక్షాత్ అసెంబ్లీలోనే చంద్రబాబు సతీమణి గురించి నీచంగా మాట్లాడారు. అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే వల్లభనేని వంశీ మోహన్ జోలికి పోలేదు ప్రభుత్వం. కానీ తన పాత తప్పులు ఎక్కడ బయట పడతాయో.. అని కొత్త తప్పులు చేశారు వల్లభనేని వంశీ మోహన్. ఏకంగా టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తిని బెదిరించారు. ఏరి కోరి కష్టాలను తెచ్చుకున్నారు. అలా ప్రభుత్వాన్ని కెలికి ఇబ్బందులు తెచ్చుకున్నారు. అంటే ప్రభుత్వం వారి జోలికి వెళ్లలేదు. ప్రభుత్వం జోలికి వారు వచ్చారన్నమాట.

వైసీపీ హయాంలో సీనియర్ మంత్రులుగా ఉన్న చాలామంది ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నారు. ఎందుకంటే వారు రాజకీయాల్లో తమ కోసం తాము పని చేశారు. కానీ దూకుడు కలిగిన నేతల మనస్తత్వాన్ని గ్రహించారు జగన్. తన రాజకీయం కోసం వారిని పావులుగా వాడుకున్నారు. అయితే ఇప్పుడు వారే మూల్యం చెల్లించుకుంటున్నారు. తమపై వస్తున్న కొత్త కేసులతోనే తాము లోపల కు వెళ్లడం ఖాయమన్న వారు సైలెంట్ అవుతున్నారు. ఈ విషయంలో కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు చాలా జాగ్రత్త పడ్డారు. అవసరమైన మాటలను మాత్రమే ఆడుతున్నారు. చర్యలకు దిగడం లేదు కూడా..

## ఢిల్లీ విమానాలపై జీపీఎస్ స్పూఫింగ్..

### పైలట్లను తప్పుదారి పట్టించేందుకు ఫేక్ అలర్ట్స్



న్యూఢిల్లీ: గడచిన వారం రోజులుగా ఢిల్లీలో విమాన జీపీఎస్ సిగ్నల్స్ లో నకిలీ అలర్ట్స్ తరచూ కనిపిస్తున్నాయి. దీన్ని జీపీఎస్ స్పూఫింగ్ అని కూడా అంటారు. దీని కింద విమాన పైలట్లు తప్పుడు నేవిగేషన్ (దారిచూపే వ్యవస్థ) అందుకోవడం, ల్యాండింగ్ సమయంలో గందరగోళపరిచే హెచ్చరికలు రావడం జరుగుతోంది. ఇటువంటి సంఘటన లు ఢిల్లీకి 100 కిలోమీటర్ల వ్యాసార్థం లోపలే జరుగుతున్నట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వర్గాలు వెల్లడించాయి. ఈ స్పూఫింగ్ పౌర విమాన యాన డైరెక్టరేట్ జనరల్(డీజీసీఏ)కి తెలియచేసినట్లు వారు చెప్పారు. స్పూఫింగ్ అనేది ఓ రకంగా సైబర్ దాడి లాంటిదే. నేవిగేషన్ సిస్టమ్స్ని తప్పుదారి పట్టించేందుకు బూటకపు జీపీఎస్ సిగ్నల్స్ని ఇది పంపు తుంది.సాధారణంగా వీటిని శత్రు సేనలకు చెందిన డ్రోన్లు, విమానాలను ధ్వంసం చేయడానికి యుద్ధ రంగంలో ఉపయోగిస్తుంటారు. నకిలీ అలర్ట్ వచ్చింది:పైలట్ గత వారం తాను ఆరు రోజులు పనిచేసినప్పుడు అనేకసార్లు తనకు జీపీఎస్ స్పూఫింగ్ ఎదురైందని ఓ పైలట్ వెల్లడించారు. ఓసారి ఢిల్లీ విమానాశ్రయంలో విమానాన్ని ల్యాండింగ్ చేస్తున్న సమయంలో కాక్పిట్ సిస్టమ్పైన ఓఅలర్ట్ కనిపించిందని, ముందున్న దారిలో ముప్పు ఉన్నట్లు ఆ అలర్ట్ పేర్కొందని, అయితే అటువంటిదేదీ అక్కడ జరగలేదని ఆయన వివరించారు. ఇవే అలర్ట్స్ అనేక ఇతర విమానాలకూ వచ్చాయని, ఈ కారణంగా అనేక విమానాలకు ఆలస్యమైందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఢిల్లీ విమానాశ్రయంలో జీపీఎస్ స్పూఫింగ్ అసాధారణమని పేర్కొన్నాయి.

## కోదాడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

**సూర్యాపేట,తెలంగాణ దిశ :**సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో రెండో రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు అన్ని మాలాధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అన్నదాత కోదాడ వాస్తవ్యులు రంగ గాంధీ జ్ఞాపకార్థం కుమారుడు రంగా శ్రీనివాసరావు ధర్మపత్ని ఆశాలత దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు పెరుగు దాత వి.ఎన్.ఆర్ నకిరేకల్ డైరీ మారేడు పుల్లారెడ్డి ధర్మపత్ని నాగమణి. కోదాడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఎంతో పేరు పొందినది.

ప్రతిరోజు కార్తీకమాసం పురస్కరించుకొని ఉదయం, సాయంత్రం ప్రత్యేక అలంకరణతో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 600 మంది స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములకు సేవ చేసుకునేందుకు కృష్ణవేణి గ్రూప్ సభ్యులు సహకరించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా రామ్మూర్తి, గజ్జి సోమేశ్వరరావు, స్వరాభి నరసయ్య, వంకాయలపాటి నాగేశ్వరరావు,( సుబ్బిశెట్టి),కొక్కు లక్ష్మీనారాయణ, చంటి, గడియారం శ్రీనివాసరావు, బాడిచే సత్య,రామనాథం, సైదులు, వెంకట్ నారాయణ, పుల్లయ్య అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



# ఎవ్వరికి పట్టని పంచాయితీలు!

**మెదక్,తెలంగాణ దిశ :** జహీరాబాద్ మున్సిపాలిటీలో విలీనం తర్వాత అల్లీపూర్ గ్రామానికి గ్రహణం చుట్టుకుంది. ఎలాంటి అభివృద్ధి పనులు చేయక పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే గ్రామాన్ని మున్సిపాలిటీ పరిధిలోకి చేర్చడంతో ప్రజల కష్టసుఖాలను పట్టించుకునే వారు కరువయ్యారు.మురుగు కాలువలు నిండినా.. రో డ్లు ధ్వంసం అయినా.. పాఠశాలతో పాటు వివిధ ప్రజోపకరమైన పనులు జరగడం లేదు. గ్రామ పంచాయతీగా ఉన్న రోజుల్లో విధి దీపాలు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరాతో పాటు వివిధ పనులు సత్వరమే జరి గేవి. మున్సిపాలిటీలో విలీనం తర్వాత ఇల్లు నిర్మించుకోవాలన్నా వాటి అనుమతులు పొందాలన్నా మున్సిపల్ అధికారులు గ్రామాన్ని పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆరోపి స్తున్నారు.గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలో గ్రామానికి చెందిన వ్యక్తి సర్పంచ్ గా, వార్డ్ మెంబర్లుగా, గ్రామపంచాయతీ సెక్రెటరీ తదితరులు గ్రామానికి సం బంధించిన వివిధ పనులను పర్యవేక్షించి వారికి కావలసిన పనులను చూసేవారు. మున్సిపాలిటీలో విలీనం తర్వాత గ్రామంలో నెలకొన్న సమస్యలు తీవ్రమవుతున్నాయి. జహీరా బాద్ మున్సిపాలిటీ ఎన్నికలు రెండు పర్యాయాలుగా వాయిదా పడడం తో గ్రా మంలో సమస్యలు తిష్ట వేస్తున్నాయి. పాఠశాలలో కూడా విద్యార్థులకు కావలసిన సదుపాయాలను మునిసిపాలిటీ అధికారులు చేపట్టకపోవడంతో వాటిలో పందులు, కుక్కలు చేరి పాఠశాల పరిసరాలు అపరిశుభ్రం చేస్తున్నాయి.ఎవరైనా ఇల్లు కట్టుకో వాలంటే గతంలో గ్రామపంచాయతీ సర్పం చ్ కానీ గ్రామ సెక్రెటరీకి దరఖాస్తు పెట్టుకుంటే సకాలంలోనే అనుమతులు వచ్చేవి. గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయ డం వల్ల మున్సిపల్ కార్యాలయానికి వెళ్లినా అధికారులు సకాలంలో పనులు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ప్రధాన రహదారి నుండి గ్రామానికి వెళ్లే రోడ్డు 10 సంవత్సరాలుగా ధ్వంసం అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రతి సంవత్సరం పన్నులు కడుతు న్నామే తప్ప గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయడం లేదు.ఈ సంవత్సరం పన్నులు వసూలు చేయడానికి గ్రామానికి వచ్చిన అ ధికారులను ప్రజలు నిలదీయడంతో పన్ను లు వసూలు చేయకుండానే వెళ్లిపోయారు. ఈ గ్రామంలో నివసించే ప్రజలు రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో ఉండడంవల్ల నిత్యం వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు. దర్గా నుండి అల్లిపురం గ్రామం వరకు రోడ్డు ధ్వంసమైనా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నారు. గతంలో సర్పంచ్ గ్రామ పరిపాలన వ్యవస్థ బాగుండేదని ప్రస్తుతం గ్రామా న్ని మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని తమ గ్రామాన్ని పంచాయతీగానే ఉంచాలని ప్రజ లు కోరుతున్నారు. గ్రామ సమస్యలు తీర్చకపోతే మున్సిపాలిటీ ఆ గ్రామ ప్రజలు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ పాలకవర్గం లేకపోవడం, మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడంతో గ్రామం అభివృద్ధికి ఆమడ దూరం లో ఉందని చెప్పవచ్చు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి గ్రామంలోని మురుగు కాలువలు, గుంతలు పడ్డ రోడ్లను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ట్రాన్స్కో అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం

**పెద్దపల్లి,తెలంగాణ దిశ :** రాష్ట్రంలోని విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా నిలుస్తున్న ఎలక్ట్రిసిటీ రాష్ట్ర ఎంప్లాయిస్ యూని యన్ 1104 ట్రాన్స్కో కంపెనీకి అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెం కటే శ్వర్లు, జి.సాయిబా బా ప్రకటించారు. ఆయనకు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినరాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయి బాబాలకు, తన నియమకానికి సహకరించిన ట్రాన్స్కో యూనియన్ ప్రెసిడెంట్ ఎం.తులసీరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నాగరాజు, అనుబంధ కార్యదర్శి కె.రామచంద్రం, సెక్రటరీ ఎన్.బాలకృష్ణలకు విశ్వనాథ్ దుర్గం కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకానికిఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యూనియన్కు, సంస్థకు మంచి పేరు తీసుకొస్తా నని హామీ ఇచ్చారు. సంస్థ అభివృద్ధి,ఉద్యోగుల సంక్షేమం, యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని ముఖ్యంగా ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్, కన్వర్షన్పై పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అధికారుల అనాలోచిత తప్పిదం

### ఈ ప్రాంత అభివృద్ధిని ఓర్వలేక బి ఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు

### కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని,తెలంగాణ దిశ :**గోదావరిఖనిలో చిన్న చిన్న రోడ్లకు పక్కన ఉన్న మైసమ్మ దేవాలయం అర్ధరాత్రి కూల్చివేయడం బాధాకరమని హిం దువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైసమ్మ దేవాలయాలు కూల్చివేయడం హిందువుల మనోభావాలు దెబ్బతీసేలాగా ఉందని చాలా బాధాకరమని పూర్తిగా అధికారుల తప్పిదమని ఆయన అన్నారు. రామగుండం అభివృద్ధికి కృషి చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులు బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారని,రామగుండం ఎమ్మెల్యే రాజ్ఠాకూర్ రామగుండం గుట్టపై కొడగట్టును తలపించే విధంగా 125అడుగుల హనుమాన్ వి గ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని అంతేకాకుండా బసంత్ నగర్ రహదారి పైన మనాలి ఠాగూర్ ఆధ్వర్యంలో మైసమ్మ దేవాలయం అభివృద్ధికి



కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

గోదావరి నది సమీపంలో సమ్మక్క సారక్క గద్దలను సింగరేణి అధికారులతో మాట్లాడి అభివృద్ధి పరుస్తుంటే స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంతం అభివృద్ధిని ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మా ట్లాడుతున్నారని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయ కులునోరు అదుపులో పెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చ రించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, ముస్తఫా తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డిసైడింగ్ ఫ్యాక్టర్ సెటిలర్స్

**హైదరాబాద్,,తెలంగాణ దిశ :**తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర రాజకీయ పరిస్థితులు నడుస్తున్నాయి. ఎవరికి ఎవరు మిత్రుడో.. ఎవరు శత్రువో తెలియడం లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విరుద్ధ ప్రభుత్వాలు ఉన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఏపీలో టీడీపీ కూటమి పాలన సాగిస్తోంది. టిడిపి కూటమిలో బిజెపి ఉంది. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ లో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఎన్డీఏ తో పాటు బిజెపికి బద్ధ శత్రువు కాంగ్రెస్. ఈ లెక్కన రెండు ప్రభుత్వాలు రాజకీయంగా విరుద్ధంగా ఏర్పడినవి. మరోవైపు ప్రతిపక్షాలు సైతం భిన్న స్థితిలో ఉన్నాయి. ఏపీలో ప్రధాన ప్రతిపక్ష హోదా రాకపోయినా.. ప్రతిపక్ష పార్టీల్లో అతిపెద్దది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో ఉన్న కేసీఆర్ పార్టీతో వైసీపీకి మైత్రి ఉంది. ఇటువంటి సందిగ్ధ రాజకీయ పరిస్థితుల్లో తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతోంది.తెలంగాణలో జరుగుతున్న ఈ ఉప ఎన్నికల్లో.. కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ అన్నట్టు పరిస్థితి ఉంది. మరో బలమైన ప్రాంతీయ పార్టీగా ఉన్న ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది. దీంతో టీడీపీతో పాటు జనసేన పరిస్థితి ఏంటి అన్నది తెలియడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ ఇప్పటికే బీఆర్ఎస్ కు మద్దతుగా నిలవడమే కాదు ప్రచారం కూడా చేస్తోంది. ఎందుకంటే 2014 రాష్ట్ర విభజన నాటి నుంచి కెసిఆర్ తో స్నేహం కొనసాగిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఈ ఇద్దరూ క్లిష్ట పరిస్థితుల్లోనే ఉన్నారు. అందుకే ఒకరికొకరు సహకరించుకోవడమే తప్పమరో పరిస్థితి ఉండదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ రెడ్డిముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు. 2023 ఎన్నికల్లో సైతం తెలుగుదేశం సైలెంట్ కావడంతోనే కాంగ్రెస్ గెలిచిందన్న ఒక వాదన ఉంది. ఎందుకంటే అప్పుడు చంద్రబాబు జైల్లో ఉన్నారు. బిజెపితో మైత్రి కుదరలేదు. అటు బిజెపి సైతం టిడిపి సహకారం కోరలేదు. తెలుగుదేశం పార్టీ తటస్థ వైఖరి అనుసరించింది. చంద్రబాబు పట్ల రేవంత్ చూపే అభిమానం.. ఆ పై రేవంత్ తెలంగాణ సీఎం అవుతాడని భావించిన టిడిపి శ్రేణులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు విశ్లేషణలు వచ్చాయి. అందుకు తగ్గట్టుగానే రేవంత్ విజయం సాధించిన తరువాత కూడా చంద్రబాబు పట్ల తన అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారు. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సయోధ్య కొనసాగుతూనే.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో మాత్రం ఎవరికి వారు పట్టుపడుతూ వచ్చారు. ఈ తరుణంలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరుగుతుండడంతో టిడిపి మద్దతు ఎవరికీ అనే వాదన వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ లో సెటిలర్స్ అధికం. ఆపై కమ్మ సామాజిక వర్గ ప్రాబల్యం ఉంటుంది. అదే సమయంలో ఏపీకి చెందిన రెడ్డి సామాజిక వర్గం సైతం ఉంది. ఎప్పటికీ వైసీపీ స్టాండ్ అదే. తెలంగాణలో బిఆర్ఎస్ గెలిస్తే.. ఆ పార్టీకి జవసత్వాలు వస్తాయి. అది ఏపీ పై కూడా ప్రభావం చూపుతుంది. అందుకే వైసిపి కెసిఆర్ పార్టీకి మద్దతు తెలుపుతోంది. సహజంగానే తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన వైసీపీని వ్యతిరేకిస్తాయి. జూబ్లీహిల్స్ లో ఉన్న సెటిలర్స్ టిడిపి తో పాటు జనసేన ను అభిమానిస్తే వారంతా కాంగ్రెస్ వైపు టర్న్ అవుతారు. వైసీపీని అభిమానించిన వారు కెసిఆర్ పార్టీ వైపు వెళ్తారు

# 2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు రెడీ

## శబరిమలకు 60 ప్రత్యేక రైళ్లు..




**హైదరాబాద్,దక్షిణాది న్యూస్ :** అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. వరకు 60 ప్రత్యేక రైళ్లను తిప్పనుంది. చర్లపల్లి, మచిలీపట్నం, నర్సాపూర్ నుంచి శబరిమల సమీప స్టేషన్ల వరకు నడుపుతుంది. ఈ రైళ్లకు సంబంధి ంచిన టికెట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది. చర్లపల్లి నుంచి కొల్లాం (రైలు నంబర్ 07107)- నవంబర్ 17, 24 తేదీల్లో,డిసెంబర్ 1,8,15, 22,29తేదీల్లో, జనవరి 5,12,19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరుతాయి. ఇవి మరుసటి రోజు కొల్లాంచేరుకుంటాయి. మొత్తం 10 రైళ్లను అందుబాటులో ఉంచారు.ఇవి పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగు తాయి. కొల్లాం నుంచి చర్లపల్లి (రైలు నంబర్ 07108)- నవంబర్ 19, 26 తేదీల్లో, డిసెంబర్ 3, 10, 17, 24,31తేదీల్లో, జనవరి 7,14,21 తేదీల్లో కొల్లా నుంచి బయల్దేరుతాయి. మరుసటి రోజు చర్లపల్లి చేరుకుంటాయి. ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, గుంటూరు, పగిడిపల్లి మీదుగా వస్తాయి.

## కమాన్ పూర్ ఎంపీ ఓ గ సౌమ్య

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :**కమాన్ పూర్ మండల పంచాయతీ అధికారిగా సౌమ్య బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీ ఒగా పనిచేసిన కాటం భాస్కర్ నర్సంపేటకు మున్సిపల్ కమిషనర్గా వెళ్లడంతో స్థానం ఖాళీ అయింది . దీంతో పనిచేస్తున్న అల్వాల మారుతిని ఇన్చార్జి ఎంపీఓ గా నియమించారు.పూర్తిస్థాయి ఎంపీ ఓ లేకపోవడంతో గ్రూప్2లో ఉత్తీర్ణత సాధి ంచిన సౌమ్యను మొదటి పోస్టింగ్ కమాన్ పూర్ లో ఇవ్వడం జరిగింది. దీంతో ఆమె బాధ్యతలను స్వీకరించారు.

**విజయనగం,తెలంగాణ దిశ ::**ఆంధ్రప్రదేశ్లో కొత్త విమానాశ్రయాల దిశగా అడుగులు పడుతున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్ర యం పనులు వేగవంతం అయ్యాయి. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు భోగాపురం ఎయిర్పోర్ట్ పనులను పరిశీలించి, ఉత్తరాంధ్రకు ఇది కీలక కేంద్రంగా మారుతుందని తెలిపారు. 2026 జూన్ నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.ఆంధ్రప్రదేశ్లో కొత్త ఎయిర్పోర్టుల దిశగా అడుగులుపడుతున్నాయి.. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం చేశారు. ఈ మేరకు ఎయిర్పోర్ట్ పనుల్ని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు పరిశీలించారు, పనుల పురోగతిపై ఆరా తీశారు. భోగాపురం గ్రీన్ఫీల్డ్ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ఒక ముఖ్యమైన కేంద్రంగా మారుతుందన్నారు రామ్మోహన్ నాయుడు. ఈ విమానాశ్రయం పూర్తయితే, ఈ ప్రాంతంలో జరిగే ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ఇది ఒక ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని ఒక పెద్ద సవాలుగా స్వీకరించారన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా, అనుకున్న సమయానికి విమానాశ్రయాన్ని పూర్తి చేయడానికి అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. 2026 జూన్ నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచిస్తున్నారన్నారు.ఈ ఏడాది డిసెంబరు చివరి వారంలో లేదా వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో విమానాశ్రయంలో విమానం ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందన్నారు రామ్మోహన్నాయుడు. విమానాశ్రయం చుట్టూ ఐదుస్టార్ హోటళ్లు కూడా వస్తున్నాయని, దీనివల్ల స్థానికులకు వారి ప్రతిభకు తగిన ఉద్యోగాలు లభిస్తాయన్నారు. తద్వారా, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం పనులు నాణ్యతతో జరుగుతున్నాయని, విశాఖపట్నం కంటే ఇక్కడ ఎక్కువ విమానాలు నడిచేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని ఎయిర్లైన్స్తో మాట్లాడామన్నారు. నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్ సదుపాయాలు కల్పిస్తామని, గ్లోబల్ స్టాండర్డ్స్తో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయంలో టాక్సీవే, రన్వేల నిర్మాణం వేగంగా జరుగు





తుందన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణం 91.7శాతం పూర్తి అయిందన్నారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది అన్నారు.భోగాపురం విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, ఈ నెలలో విశాఖలో నిర్వహించబోయే పారిశ్రామిక సదస్సులో ఏవియేషన్ రంగానికి సంబంధి ంచిన పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. గతంలో కేంద్రమంత్రి అశోక్గజపతిరాజు పునాది వేసిన ఈ విమానాశ్రయం చివరిదశకు రావడం చాలా సంతోషంగా ఉందని.. భోగాపురం విమానాశ్రయం ఈ ప్రాంత రూపురేఖలను మార్చివేసి,అభివృద్ధిని వేగవంతం చేస్తుందని అన్నారు. ఆ తర్వాత, విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన జీఎంఆర్ఎల్అండ్టీ అధికారులతో ఒక సమీక్ష సమావేశంజరిగింది. విజయనగరం, విశాఖపట్నం,శ్రీకాకుళం జిల్లాల నుంచి విమానాశ్రయానికి త్వరగా చేరుకోవడానికి అవసరమైన కొత్తరోడ్ల నిర్మాణం,ట్రంపెట్ బ్రిడ్జి వంటివాటిపై అధికారులతో చర్చించారు.ఈ కొత్త రోడ్లు, బ్రిడ్జిలు ప్రయాణ సమయాన్ని తగ్గించి, ప్రజలకు సౌకర్యంగా ఉంటాయని భావిస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించాను. ప్రధాన టెర్మినల్ భవనం, అరైవల్-డిపార్చర్ జోన్లు, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్ తదితర కీలక సౌకర్యాలను పరిశీలించి, ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబించేలా డిజైన్లో మార్పులపై సూచనలు ఇచ్చాను. ఉఓఖీ మరియు ఒ సంస్థలతో సమీక్షా సమావేశం నిర్వహించి, మిగిలిన పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ప్రతి అంశంలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటించాలని ఆదేశించాను.ప్రాజెక్టు ఇప్పటివరకు 91.7% పూర్తయినందుకు సంతోషంగా ఉంది. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థికాభివృద్ధికివాణిజ్యానికి, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మారనుంది.గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీనరేంద్ర మోదీ గారి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 2026 జూన్ నాటికి పూర్తి చేసి దేశానికి అంకితం చేయడానికి కట్టుబడి ఉన్నాము' అంటూ కేంద్రమం?తరి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

# ఈ రోడ్డు బాగుపడేది.. ఎప్పుడూ?

**హైదరాబాద్,,తెలంగాణ దిశ :**రాష్ట్రంలోనే అత్యంత ప్రమాదకర రోడ్డు మార్గాల్లో అదొకటి.. బాగా రద్దీగా ఉండే రూట్లలో ఇదొకటి. నిత్యం చీమల బారులా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అడుగుకో గుంత.. వాహనం అదుపుతప్పితే ప్రాణం పోయినట్లే. నేతలు హామీలు ఇచ్చినా.. ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డు రూపు మాత్రం మారడం లేదు. చేవెళ్ల బస్సు ప్రమాదం నేపథ్యంలో మరోసారి వార్తల్లోకెక్కింది. బీజాపూర్ - హైదరాబాద్ జాతీయ రహదారి మొత్తం మూలమలు పులు, ఇరుకైన రోడ్లు ప్రస్తుతం ప్రయాణికులకు వెన్నులో వణుకు పుట్టిస్తున్నది. ఉదయం, రాత్రి వేళలో ఈ రహదారి గుండా ప్రయాణా లు ప్రమాదాలకు పిలుపులుగా మారాయి. రయ్.. రయ్ అంటూ దూసుకుపోతున్న డంపర్లు, టిప్పర్లు, లారీల మోతకు ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా రాకపోకలు సాగించడంతోపాటు పరిమితికి మించి తమ వాహనాల్లో టన్నుల కొద్ది లోడుతో రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఈ రహదారంతా అడుక్కో గుంత మాదిరిగా ప్రమాదకరంగా మారింది. గత మూడు రోజుల క్రితం చేవెళ్ల సమీపం మిర్జాగూడ వద్ద రోడ్డుపైన గుంతను తప్పించబోయి అతివేగంతో కంకర టిప్పర్.. ఆర్టీసీని బస్సును ఢీ కొట్టిన ఘటనలో 19 ముందు ప్రయాణికులు మృతి చెందిన ఘటన అందరిని కలిచి వేస్తుంది. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం రోడ్డువి స్తరణ పనులు జాప్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వం... అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.గత 10 ఏళ్ల నుంచి బీజాపూర్ -హైదరాబాద్ రోడ్డు విస్తరణ మీదనే చేవెళ్ల రాజకీయం నడుస్తూ వస్తుంది. కర్ణాటక రాష్ట్రంలోని పలు ముఖ్యమైన జిల్లాలు, వికారాబాద్ నారాయణపేట జిల్లాల కు కొడంగల్, తాండూరు, పరిగి చేవెళ్ల నియోజకవర్గం మీదుగా వెళ్లే రహదారి ప్రధాన రోడ్డు కావడం గమనార్హం. వివిధ ప్రాంతాల ప్రజలంతా రాష్ట్ర రాజధానికి రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ రహదారి ప్రతినిత్యం చీమలదండులా వాహనాల బారులు కనిపిస్తూ ఉంటాయి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన రోడ్డు విస్తరణ కాకపోవడంతో ప్రతినిత్యం ప్రమాదాలు చోటుచేసుకుని వందలాది ప్రాణాలు పోవడంతో పాటు పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.అప్పా జంక్షన్ నుంచి మోయినాబాద్, చేవెళ్ల, మన్నెగూడ, వికారాబాద్ వరకు రహదారి అస్తవ్యస్తంగా మారింది. గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేసినా ఇటీవల కురిసిన వర్షాలకు బీటీరోడ్డు తేలి అధ్వానంగా మారింది. ప్రతినిత్యం ఈ రహదారి నుంచి రైతులు పండించిన పంటలు, కూరగాయలు, పూలు, పండ్లు, తాండూరు నుంచి సిమెంట్ ట్యాంకర్లు, బండలు, పెద్దేముల్ నుంచి సుద్ద, వికారాబాద్, మర్పల్లి, మోమిన్ పేట్, నవాబ్ పేట్ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో ఎర్రమట్టి లారీలు రోజు రాకపోకలు సాగిస్తుంటాయి.పరిమితికి మించి సరుకు రవాణా చేసినా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. తెలిసిన కూడా మామూళ్ల మత్తులో రవాణా శాఖ అధికారులు తూతూమంత్రంగానే తనిఖీలు నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు ఫోర్ లైన్ల రహదారి కోసం ఐదేళ్ల క్రితమే రూ.925 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే అయితే రోడ్డుకి ఇరువైపులా మర్రిచెట్ల తొలగింపు విషయంపై కొందరు పర్యావరణవేత్తలు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు దాఖలు చేయడంతో పనులకు బ్రేక్ పడింది. గతంలో మంత్రులుగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, మాజీఎంపీ రంజిత్ రెడ్డి, ప్రస్తుత ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై ఉమ్మడి రంగారెడ్డి ప్రజలు ప్రస్తుతం గుర్రుగా ఉన్నారు. రోడ్డు విస్తరణ విషయంలో ప్రత్యేకశ్రద్ధ చూపడంలో విఫలం కావడంతోనే రోడ్డు ప్రమాదాలను బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నాలుగు రోజుల నుంచి చేవెళ్ల, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలంతా రోడ్డు విస్తరణ చేపట్టాలంటూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా గత పాలకుల తీరుపై విమర్శలు గుప్పిస్తూ అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. రోడ్డు ప్రమాదాల పైన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. రోడ్లు బాగుంటేనే ప్రమాదాలు ఎక్కువ జరగుతాయని ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంపై ప్రజలు మండిపడుతున్నా రు. రోడ్డు సరిగా లేకపోతేనే యాక్సిడెంట్లు కావు బండ్లు నెమ్మదిగా వెళ్తాయి...రోడ్లు ఎంత మంచిగా ఉంటే అన్ని ప్రమాదాలు జరగుతాయని అయన కామెంట్ చేయడంపై ప్రజలంతా అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. మరో పక్క చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగిన రోజే ఎమ్మెల్యే కాల యాదయ్య షాబాద్ లో అభివృద్ధి కార్యక్రమంలో జిమ్ ఓపెనింగ్ పాల్గొనడం పై ఆయనపై సైతం పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గంలో ఇంత పెద్ద ప్రమాదం జరిగి 19 మంది చనిపోతే స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి..ప్రారంభోత్సవాలో ఎలా పాల్గొంటారని నియోజకవర్గ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. ఇది ఇది ప్రజల సమస్యలపై నేతలకు ఉన్న చిత్తశుద్ధి అంటూ పలు సామాజిక వేదికల మీద విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిత్తశుద్ధితో ప్రజలు పడుతున్న బాధలను గుర్తించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలంటే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు సంధిస్తున్నారు.

## మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ దాసరి సురేందర్ గ్యాంగ్ అరెస్ట్




సుబేదారి: మోస్ట్ వాంటెడ్ క్రిమినల్, హైదరాబాద్ నగర బహిష్కరణకు గురైన దాసరిసురేందర్ అలియాస్సూరీని వరం గల్ పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఎనిమిది మంది ముఠా సభ్యులను ఈస్ట్జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మీడియా ఎదుట హాజరుపరిచారు. కరడుగట్టిన నేరస్తుడు సూరీ హైదరాబాద్ పోలీసులు నగర బహిష్కరణకు గురైన తరువాత వరంగల్ నగరంలోని భీమారంలో మకాం వేశాడు. ఏడుగురితో ముఠా ఏర్పాటు చేసుకున్నాడు. అక్టోబర్ 18న రాత్రి సమయంలో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని శాయంపేట మండలం మందారిపేట హైవే రోడ్డులో లారీ డ్రైవర్ను బెదిరించి రెండు బైకులలో పెట్రోల్ పొయించుకున్నాడు. లారీ డ్రైవర్ పిర్యాదు మేరకు శాయంపేట, వరంగల్ పోలీసు కమిషనరేట్ టాస్క్ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ముఠా నుంచి రెండు పిస్టల్స్, కత్తి, రెండు బైకులు, ఎనిమిది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది మంది ముఠాలో నలుగురు విద్యార్థులు ఉన్నారు.

## బాలికలకు అవగాహన




**జయశంకర్,తెలంగాణ దిశ :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు పలిమేల, మరియు మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో డీహె ఈ డబ్ల్యూ, సీ హెచ్ ఎల్, సఖి విభాగాల సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమాన్ని కల్పించడం జరిగింది అని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి పాల్గొని బాల్యవివాహాలు, బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, ఆడపిల్లల చదువు, బాలల హక్కులు, సోషల్ మీడియా ప్రతికూలత, మహిళల సమస్యల పైన అవగాహన మల్లేశ్వరితెలిపారు అని ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక , సూపర్వైజర్ శివరానీ ,డి హెచ్ డబ్ల్యూ కోఆర్డినేటర్ అనూష , సఖి సరిత , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, పున్నం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని, వారందరి తోటి బాలికల పైన ప్రతిజ్ఞ చేపించడం జరిగిందని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి తెలియజేశారు.

## దిల్లీ ఎయిర్పోర్టులో

# సాంకేతిక సమస్య

## విమానాల రాకపోకలకు అంతరాయం



న్యూఢిల్లీ: దేశ రాజధాని దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం సాంకేతిక సమస్య తలెత్తింది. ఎయిర్పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతికలోపం తలెత్తడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీని కారణంగా దాదాపు 100కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోజుకు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. తాము ప్రయాణిస్తున్న విమానం రన్వేపై అరగంటకు పైగా నిలిచిపోయిందని, ఏటీసీ సిస్టమ్లో సమస్య వల్లే ఈ జాప్యం జరిగిందని సిబ్బంది తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. ఈ గ్లిచ్ కారణంగా విమానాల రాకపోకలు రెండింటికీ కొంతసేపు అంతరాయం ఏర్పడింది. దీంతో బోర్డింగ్ గేట్ల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగిపోయింది. సాంకేతిక బృందాలు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాయని, త్వరలోనే కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని ఎయిర్ ఇండియా సిబ్బంది ప్రయాణికులకు సర్దిచెప్పారు. ఆశ్చర్యకరంగా ఇదే విమానాశ్రయంలో ఇలాంటి సాంకేతిక సమస్య తలెత్తడం ఈ వారంలో ఇది రెండోసారి. కేవలం రెండు రోజుల క్రితం, బుధవారం నాడు కూడా ఇదే తరహాలో సమస్య తలెత్తగా, దాన్ని పరిష్కరించినట్లు, కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలతో ముందుకు సాగవచ్చని కూడా సూచించారు. బుధవారం నాటి సమస్యపై ఎయిర్ ఇండియా స్పందిస్తూ.. థర్డ్-పార్టీ కనెక్టివిటీ నెట్వర్క్లో సమస్య కారణంగా కొన్ని ఎయిర్లైన్స్తో పాటు తమ చెక్-ఇన్ సిస్టమ్లు కూడా ప్రభావితమయ్యాయని, అందుకే విమానాలు ఆలస్యమయ్యాయని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపింది. సిస్టమ్ను పునరుద్ధరించామని, అయితే పరిస్థితి చక్కబడే వరకు కొన్ని విమానాలు ఆలస్యంగా నడవొచ్చని వివరించింది. అయితే, అంతా సర్దుకుందని ప్రకటించిన రెండు రోజులకే అదే తరహా సమస్య పునరావృతం కావడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. తాజా ఘటనపై ఎయిర్లైన్స్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# గగన్ యాన్ కు రెడీ అవుతున్న భారత్




బెంగళూరు: భారత అంతరిక్ష చరిత్రలో అపూర్వ ఘట్టానికి నాంది పలకనున్నారు. ఆరుదశాబ్దాల భారత అంతరిక్ష పరిశోధనల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం మొదలు కాబోతోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎూఖీూ చేపట్టిన మానవ సహిత అంతరిక్ష మిషన్ గగనయాన్ ప్రాజెక్టులో తొలి అడుగు వచ్చే నెలలోనే పడబోతోంది.. డిసెంబర్‌లో జరగనున్న మిషన్ ఈ దిశలో మొదటి ముఖ్యమైన అడుగు. ఈ ప్రయోగంలో వ్యోమిత్రఅనే ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హ్యూమనాయిడ్ రోబోను స్పేస్‌లోకి పంపనున్నారు. కొన్ని సంవత్సరాలుగా మన పరిశోధన సంస్థలు ఈ స్పేస్ రోబోను రూపొందించాయి. ఈ మిషన్‌లో ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్ సిస్టమ్, అవియానిక్స్,సేఫ్టీ ప్రోటోకాల్‌లు, లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు వంటి భాగాలను అసలు అంతరిక్ష పరిస్థితుల్లో పరీక్షించనున్నారు. వ్యోమిత్రస్పేస్ ఫ్లైట్ సేకరించే డేటా, భవిష్యత్తులో మానవ యాత్రల భద్రతా ప్రమాణాల కోసం కీలకంగా ఉపయోగపడుతుంది. గగనయాన్ మిషన్ భారత అంతరిక్ష చరిత్రలో కొత్త యుగాన్ని ప్రారంభించబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్వదేశీ సాంకేతికతతో రూ పొందించిన క్రూస్ మాడ్యూల్, సర్వీస్ మాడ్యూల్,ఎస్కేప్ సిస్టమ్ వంటి కీలక టెక్నాలజీలను పరీక్షిస్తోంది. దీని లక్ష్యం? భారతీయ వ్యోమగాములను భవిష్యత్తులో భూమి చుట్టూ కక్ష్యలోకి పంపి, సురక్షితంగా తిరిగి తీసుకురావడం.వ్యోమిత్ర ఫ్లైట్ విజయవంతమైతే, భారత్ మానవ అంతరిక్ష యాత్రకు సాంకేతికంగా సిద్ధమవుతుంది. ఇది మన ఎూఖీూ ధృఢ సంకల్పానికి ప్రతీక. స్వదేశీ రాకెట్ ఇంజినీరింగ్, స్పేస్ రోబోటిక్స్, లైఫ్ సపోర్ట్ టెక్నాలజీలు వంటి రంగాల్లో మనం ఎంత పురోగతి సాధించామో ఈప్రయోగం ద్వారా భారత్ ప్రపంచానికిచాటనుంది. ఇప్పటివరకు ఈ స్థాయికి చేరుకున్న దేశాలు కేవలం అమెరికా,రష్యా, చైనా మాత్రమే. గగనయాన్ ద్వారాభారత్ ఆ జాబితాలో చేరడం, శాస్త్రసాంకేతిక రంగంలో మైలురాయిగా నిలుస్తుంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రస్తుతం తన చరిత్రలోనే అత్యంత విస్తృతమైన ప్రణాళికను అమలు చేస్తోంది. 2026 మార్చి నాటికి ఏడు కీలక మిషన్‌లను పూర్తి చేయడం, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న ఐదేళ్లలో 50 రాకెట్ లాంచ్‌లు అనే విజన్ సాధించడం ఈ వ్యూహం యొక్క ప్రధాన భాగం. ఈప్రణాళికలో కేవలం రాకెట్ ప్రయోగాల సంఖ్య పెరగడం మాత్రమే కాదు మానవ అంతరిక్ష ప్రయాణం, భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం,దీర్ఘకాల మిషన్‌లు వంటి కొత్తదిశల్లోనూ ఇస్రో పయనించనుంది.చంద్రయాన్ సక్సెస్ చేసి.. మంగళయాన్‌ను విజయవంతం చేసిన భారత్.తన గగనయాన్ ప్రాజెక్టు తర్వాత మరో భారీ టార్గెట్ పెట్టుకుంది. గగనయాన్ ప్రాజెక్ట్‌ను విస్తరించి,భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం కూడా ఇందులో భాగంగా చేర్చారు. దీని కోసం ప్రభుత్వం మొత్తం బడ్జెట్‌ను ?20,193 కోట్లకు (సుమారు వి2.4 బిలియన్) పెంచింది. ఈ బడ్జెట్ కేవలం గగనయాన్ మానవ యాత్రలకే కాదు 2028 వరకు సాగే దీర్ఘకాల మిషన్‌లు, స్పేస్ స్టేషన్ మాడ్యూల్ డిజైన్, లాంగ్-డ్యూరేషన్ లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు అభివృద్ధికి కూడా వినియోగిస్తారు. ఈ విస్తృత ప్రోగ్రామ్‌లో 600కి పైగా భారతీయ వెండర్లు,పరిశ్రమలు, టెక్ స్టార్టప్‌లు పాల్గొంటున్నాయి. ఇది స్వదేశీ పరిశ్రమలకు అంతరిక్ష రంగంలో పెద్ద అవకాశాలను తెరుస్తోంది. స్పేస్ హాబిటేషన్, రోబోటిక్ అసిస్టెన్స్, ఆటోమేటెడ్ కంట్రోల్ వంటి సాంకేతిక రంగాల్లో భారత్ తన నైపుణ్యాన్ని ప్రపంచానికి చూపించబోతోంది.భారత స్పేస్ స్టేషన్-2035 నాటికి లక్ష్యం: భారత స్పేస్ స్టేషన్ నిర్మాణానికి పునాది వేస్తోంది. ఈ ప్రాజెక్ట్ 2035 నాటికి పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుత బడ్జెట్‌లోని భాగం ప్రారంభ పరిశోధన, హ్యాబిటాట్ మాడ్యూల్ డిజైన్, ఆక్సిజన్ మరియు వాటర్ రీసైక్లింగ్ సిస్టమ్‌లు, స్పేస్ పవర్ జనరేషన్ టెక్నాలజీలు వంటి విభాగాలకు కేటాయించారు. భారత స్పేస్ స్టేషన్ ద్వారా భూమి చుట్టూ స్వతంత్రంగా మానవ యాత్రలు, ప్రయోగాలు, పరిశోధనల సామర్థ్యాన్ని సాధించబోతోంది. ఇది అమెరికా రష్యా, చైనా తర్వాత స్వతంత్ర స్పేస్ స్టేషన్ కలిగిన అరుదైన దేశాల జాబితాలో భారత్‌ను నిలబెట్టనుంది.

## పోచమ్మ దేవాలయాలను తిరిగి నిర్మించాలి

**స్థానిక ఎమ్మెల్యే బేషరతుగా రామగుండం ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి**



**గోదావరిఖని,తెలంగాణ దిశ :**గోదావరిఖని ప్రాంతంలో దారి మైసమ్మ దేవాలయ లను అర్ధరాత్రి దొంగల మాదిరిగా హిందూ దేవాలయం కూల గొట్టడం హిందువుల మనోభావాలు దెబ్బతిసే విధంగా ఉన్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి అన్నారు. చౌరస్తా సమీపంలో గలపోచమ్మ గుడి ఆవరణలో కొండపర్తి సంజీవ్ ఆధ్వర్యంలో ఐక్యవేదికగా వివిధ పార్టీల నాయకు లు హిందువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ రామగుండం ప్రజలకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని కులగొట్టిన దారి మైసమ్మలస్థానంలో తిరిగి మైసమ్మ దేవాలయాలు నిర్మించాలని, సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని అని అన్నారు. రామగుండం ప్రాంతంలో దేవుళ్ళకే భద్రత లేనప్పుడు మనుషులకు ఎలాంటి భద్రత కల్పిస్తారని అని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అహంకారంతో అధికార జలుముతో ఇష్టం వచ్చిన రీతిలో వివరిస్తున్నారని అన్నారు. రామగుం డం నియోజకవర్గం లో తక్షణమే కూలగొట్టిన మైసమ్మ దేవాలయా లను పునర్ నిర్మిం చాలని ఐక్యవేదికగా పలువురు అన్నారు. అనంత రం ఐక్యవేదక నా యకులుర్యాలీగాబయలుదేరి రామగుండం కార్పొరేషన్ ముందు స్థానిక ఎన్టిపిసి రోడ్డుపై బేటాయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి, కోమల్ల మహేష్, పిడుగు కృష్ణ, యాదగిరి సత్తయ్య, అయోధ్య రవిలు పాల్గొన్నారు.

## మెట్రో ప్లాట్ ఫాంల వద్ద స్టీల్ గ్రిల్స్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో ప్లాట్‌ఫామ్‌ల వద్ద స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మెట్రో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట కొన్ని ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసి.. ఆ తర్వాత క్రమంగా అన్ని స్టేషన్లకు విస్తరించాలని చూస్తోంది. రానున్న రెండున్నర ఏళ్లలో హైదరాబాద్‌లోని అన్ని మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.ప్రయాణికులకు భద్రత కోసం హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్.. అనేక చర్యలు చేపడుతోంది. నిత్యం ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలు, ఇతర పనుల కోసం మెట్రోలో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రద్దీ సమయా ల్లో మెట్రో స్టేషన్లు.. ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. నిత్యం మెట్రో రైళ్లలో లక్షలాది మంది ప్రయాణిస్తున్నారు. దీంతో కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండా స్టేషన్లు, ప్లాట్‌ఫామ్‌లు నిండిపోతు న్నాయి. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు చూస్తున్నారుఇక మెట్రో రైలు వచ్చే సమయంలో ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్న ప్రయాణికుల మధ్య తోపులాటలు చోటు చేసుకుంటుండటంతో.. వారు రైలు పట్టాలపై పడే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. మెట్రో ప్లాట్‌ఫామ్‌లపై స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మెట్రో రైలు డోర్ల వద్ద కాకుండా కోచ్‌ల పొడవునా.. ప్లాట్‌ఫామ్‌పై ఈ ఉక్కు కంచెను ఏర్పాటు చేయనున్నారు.మొదట కొన్ని స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేసి.. అవి ఏ రకంగా పనిచేస్తున్నాయో చూసి.. ఆ తర్వాత క్రమంగా మిగిలిన స్టేషన్లకు విస్తరించాలని భావిస్తున్నారు. వచ్చే రెండున్నర సంవత్సరాల్లో నగరవ్యాప్తంగా అన్ని స్టేషన్లలోనూ ఈ స్టీల్ గ్రిల్స్ తీసుకురావాలని యోచిస్తున్నారు. అయితే ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణికులు, నెటిజన్ల నుంచి భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మెట్రో రైలు వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేయడం వల్ల.. తోపులాటలు జరిగినా ప్రయాణికులు పట్టాలపై పడి ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలు కాకుండా ఉంటుందని కొందరు పేర్కొంటున్నారు. ఇలా చేయడం వల్ల చాలా ప్రమాదాలను ముందుగానే నివారించ వచ్చని చెబుతున్నారు. అయితే ఇవి ఇప్పటికే ఏర్పాటు చేయాల్సిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయినప్పటికీ మొత్తమే ఏర్పాటు చేయకపోవడం కన్నా ఆలస్యంగానైనా ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషం అంటూ చెబుతున్నారు. కానీ కొందరు మాత్రం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇలా స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం వల్ల.. మెట్రో రైలు, గ్రిల్స్ మధ్య ప్రయాణికులు ఇరుక్కుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మెట్రో రైలు ప్లా?ట్‌ఫామ్‌పైకి రాగానే అందులోకి ఎక్కేందుకు ఒకేసారి ప్రయాణికులు అంతా ఎగబడితే తోపులాట జరుగుతుందని పేర్కొంటున్నారు. ఇక రైలు ఎక్కి, దిగే ప్రయాణికులకు ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం వల్ల కొత్త సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు.ఇప్పటికే మెట్రో రైలు డోర్ల వద్ద తోపులాటలు జరుగుతున్నాయని.. ఇక ఆ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేస్తే.. ఆ సమస్య మరింత తీవ్రం అవుతుందని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఏ ఏమైనా ముందుగా s ప్రయాణికుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూసి.. మిగిలిన స్టేషన్లలో ఏర్పాటు చేయాలా వద్దా అనేది చూడాలని ప్రయాణికులు సూచిస్తున్నారు.

## జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్, విజయవాడ మధ్య ఉన్న జాతీయ రహదారిలో ప్రయాణించేవారికి శుభవార్త. త్వరలోనే వీరికి ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్-విజయవాడల మధ్య ఉన్న 65వ జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ జాతీయ రహదారిలో 40వ కిలోమీటరు నుంచి 269వ కిలోమీటరు వరకు మొత్తం 229 కిలోమీటర్ల పొడవున రహదారిని 4లేన్ల నుంచి 6 లేన్లకు విస్తరించనున్నారు. ఈ నేషనల్ హైవే విస్తరణ పనులకు అవసరమైన భూసేకరణ కోసం కేంద్ర రహదారి, రవాణా శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ భూసేకరణ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని పలు జిల్లాల్లో భూసేకరణ బాధ్యతలను పలువురు అధికారులకు అప్పగించారు. తెలంగాణ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలంలో 9 గ్రామాల్లో భూసేకరణ చేయనున్నారు. నల్గొండ జిల్లాలోని చిట్యాలలో 5 గ్రామాలు, నార్కెట్‌పల్లిలో 5 గ్రామాలు, కట్టంగూర్‌లో 4, నకిరేకల్‌లో 2 గ్రామాలు, కేతేపల్లిలో 4 గ్రామాల్లో భూసేకరణ బాధ్యతలను అక్కడి ఆర్డీఓలకు అప్పగించారు. సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట మండలంలో 4 గ్రామాలు, చివ్వెంలలో 6 గ్రామాలు, కోదాడ మండలంలో 4 గ్రామాలు, మునగాల మండలంలోని 5 గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ జరగనుంది.ఆంధ్రప్రదేశ్ పరిధిలో భూసేకరణ పనులను జాయింట్ కలెక్టర్లకు అప్పగించారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ మండలంలో 4 గ్రామాలు, ఇబ్రహీంపట్నంలో 12 గ్రామాలు, జగ్గయ్యపేటలో 7 గ్రామాలు, కంచికచర్లలో 4 గ్రామాలు, పెనుగంచిప్రోలులో 3 గ్రామాలు, విజయవాడ రూరల్‌లో 1 గ్రామం, విజయవాడ వెస్ట్‌లో 2 గ్రామాలు, విజయవాడ నార్త్ పరిధిలోని 1 గ్రామంలో భూసేకరణ చేపట్టే బాధ్యతలను అక్కడి జాయింట్ కలెక్టర్లకు అప్పగించారు. నేషనల్ హైవే 65 రహదారి విస్తరణతో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణం మరింత సులభత రం కానుంది. నేషనల్ హైవే 65మీద జిల్లాలవారీగా దూరం కి.మీ.లలో, యాదాద్రి జిల్లాలో 6.2 కి.మీ నుంచి 126.8 కి.మీ వరకు, సూర్యాపేట జిల్లాలో 126.8 నుంచి 191.2 కి.మీ వరకు, ఎన్టీఆర్ జిల్లా 191.2 కి.మీ నుంచి 270.86 కి.మీ వరకు.

## రోడ్లు పై గుంతల మరమ్మత్తులు వెంటనే చేయాలి



### రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి: బీఆర్ఎస్

**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ దిశ :** అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొండంత దూరం ఉందని,ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు కరకగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ.. బయ్యారం(కరకగూడెం)-తాడ్వాయిప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారితీస్తుందని,రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే ప్రాణన ష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆక్షేపించారు. జిల్లా మంత్రులు వెంటనే స్పందించి డిఎంఎఫ్ టి,సిఎస్ఆర్ నిధుల నుండిరోడ్ల పై ఏ ర్పడిన గుంతలను మరమ్మత్తులు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు. రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమరం రాంబాబు,అక్కిరెడ్డి వెంకటరెడ్డి,రేగా సత్యనారాయణ, బైరిశెట్టి చిరంజీవి,పోగు వెంకటేశ్వర్లు, బుడగం రాము,గుడ్ల రంజిత్,అత్తె సత్యనారాయణ,మాజీ సర్పంచులు:ఊకే రామనాథం,పాయం నరసింహారావు, కొమరం విశ్వనాథం,కొమరం శ్రీను,భూక్య అర్జున్,గొగ్గల నారాయణ, పోగు ఎల్లగౌడ్,పఠాన్ యాకుబ్ ఖాన్,ఈసం సమ్మయ్య,పులి శ్రీధర్,గుమ్మడివెల్లి ప్రసాద్,భాస్కర్,ాలు,సోషల్ మీడియా మండల అధ్యక్షులు సిద్ధి సునీల్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్ఘన్-పాక్ సరిహద్దులో కాల్పుల మోత..

### ఐదుగురు పౌరుల మృతి



కాందహార్ ప్రావిన్స్: ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు జరుగుతున్న తరుణంలోనే సరిహద్దుల్లో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఐదుగురు ఆఫ్ఘన్ పౌరులు మరణించగా, మరో ఆరుగురు గాయపడ్డారు. ఈ కాల్పులకు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇరు దేశాలు ప్రకటనలు విడుదల చేశాయి. ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్ ప్రావిన్స్‌కు చెందిన స్పిన్ బోల్డాక్ జిల్లా ఆసుపత్రి అధికారి ఈ వివరాలను వెల్లడించారు.

మృతుల్లో నలుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ వైపు ప్రాణనష్టంపై తక్షణ సమాచారం అందుబాటులోలేదు. టర్కీలోని ఇస్తాంబుల్‌లో పాకిస్థాన్‌తో మూడో విడత చర్చలు ప్రారంభమైన సమయంలోనే పాక్ దళాలు తమపై కాల్పులు జరిపాయని తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్‌ఆరోపించారు. "చర్చల బృందానికి గౌరవం ఇచ్చి,పౌర నష్టాన్ని నివారించేందుకు మాదళాలు సంయమనం పాటిస్తు న్నాయి" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.



అయితే ఈ ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. "ఆఫ్ఘన్ వైపు నుంచి వచ్చిన ఆరోపణలను మేము తోసిపుచ్చుతున్నాం. ఆఫ్ఘనిస్థాన్ వైపు నుంచే కాల్పులు ప్రారంభమయ్యాయి. మా భద్రతా దళాలు బాధ్యతాయుతంగా, పరిమితంగా స్పందించాయి" అని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

కాల్పులు సుమారు 10 నుంచి 15 నిమిషాల పాటు జరిగినట్లు స్థానిక అధికారులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చిందని, కాల్పుల విరమణ అమలులో ఉందని పాకిస్థాన్ ధ్రువీకరించింది. ఇరు దేశాల మధ్య ఘర్షణలను నివారించేందుకు టర్కీ వేదికగా శాంతి చర్చలు జరుగుతున్నాయి. అయితే కాల్పుల విరమణ ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకో వడంలో గత వారం చర్చలు ప్రతిష్ఠంభనలో పడ్డాయి.

పాకిస్థాన్‌లో దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) వంటి ఉగ్రవాద గ్రూపులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వంఖండిస్తోంది. గత అక్టోబర్‌లో జరిగిన ఘర్షణల్లో ఆఫ్ఘన్ వైపు 50మంది పౌరులు మరణించగా, పాకిస్థాన్‌కు చెందిన 23 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో తాజా ఘటన మరోసారి ఆందోళన కలిగిస్తోంది.

# తమిళంలో ప్రభుదేవాతో రొమాన్స్ చేసిన అనసూయ..



టాలీవుడ్‌లో యాంకర్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనసూయ భరద్వాజ్ ఇప్పుడు కోలీవుడ్ ఆడియన్స్‌ను ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. 'పుష్ప 2', 'రజాకార్' వంటి సినిమాలతో ఇటీవల ప్రేక్షకులను పలకరించిన అనసూయ తాజాగా తమిళ సినిమాలో గ్లామరస్ లుక్‌లో కనువిందు చేశారు. ప్రభుదేవా హీరోగా నటిస్తున్న 'ఊల్ఫ్' సినిమాలో అనసూయ స్పెషల్ సాంగ్ చేశారు. ఈ సినిమాలో ఆమెతో పాటు లక్ష్మీరాయ్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. వినూ వెంకటేశ్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్‌నుంచి ఎప్పటి నుంచోఎలాంటి అప్‌డేట్‌రాకపోవడంతో సినిమా ఆగిపోయిందనే వార్తలు వచ్చాయి. అయితే, ఎవరూ ఊహించని విధంగా మేకర్స్ తాజాగా 'సాసా సాసా' అంటూ సాగే ఐటమ్ సాంగ్ ను విడుదల చేశారు. ఈ పాటలో అనసూయ గ్లామరస్ అవతారంలో కనిపిస్తూ ప్రభుదేవాతో రొమాంటిక్‌గా డాన్స్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'పుష్ప 2'లో మాస్ లుక్‌తో అదరగొట్టిన తర్వాత ఇప్పుడు పూర్తిగా భిన్నమైన స్టైలిష్ అవతారంలో కనిపించడంతో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో విడుదల కానున్న ఈ 'ఊల్ఫ్' చిత్రాన్ని త్వరలోనే థియేటర్లలో రిలీజ్ చేయాలని చిత్రబృందం భావిస్తోంది. తాజాగా రిలీజ్ చేసిన ఈ సాంగ్‌తో మూవీపై మళ్లీ ఆసక్తి పెరిగింది. అనసూయ అభిమానులు ఇప్పుడు ఆమె తమిళ ఎంట్రీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రంగస్థలం చిత్రంతో వెండితెరకి పరిచయమైన అందాల ముద్దుగుమ్మ అనసూయ తన నటనతో ఎంతగానో మెప్పించింది. ఈ సినిమాలో అనసూయ నటనకి ఫిదా కాని వారు లేరు. ఈ సినిమా తర్వాత అనసూయకి చాలా అవకాశాలు వచ్చాయి. ఇటీవల తెలుగులో కాస్త అవకాశాలు తగ్గడంతో ఇప్పుడు ఈ అమ్మడు తమిళంలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది.

# సినిమా

## రాజాసాబ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ముహుర్తం ఫిక్స్..




పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటించిన చిత్రం "ది రాజాసాబ్". ఈ సినిమాకు దర్శకుడు మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. "ది రాజాసాబ్" సినిమాకు ఎస్ఎస్ తమన్ సంగీతం అందించారు. ఈ సినిమా కోసం ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాగా, ఈ సినిమా జనవరి 9, 2026 రోజు సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా తెలుగు, హిందీ, మలయాళం, తమిళం, కన్నడ భాషలలో రిలీజ్ కానుంది. "ది రాజాసాబ్" సినిమాను రొమాంటిక్ హారర్ కామెడీ సినిమాగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సరసన హీరోయిన్ గా ఏకంగా ముగ్గురు హీరోయిన్లు నటించారు. అందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటించారు. కాగా, ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను అమెరికాలో ప్లాన్ చేస్తున్నట్లుగా టాలీవుడ్ సర్కిల్స్ లో ఓ వార్త హాట్ టాపిక్ గా మారింది. తెలుగులో కేవలం ప్రెస్ మీట్లతో మాత్రమే సరిపెట్టి అమెరికాలో మాత్రం గ్రాండ్ గా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకలను నిర్వహించాలని దర్శక నిర్మాతలు ప్లాన్ లో ఉన్నారట. అమెరికాలో "ది రాజాసాబ్" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించాలని అందుకోసం భారీగా బడ్జెట్ ను కేటాయించినట్లుగా తెలుస్తోంది. కాగా అమెరికాలో ఉన్న తెలుగు వారందరూ "ది రాజాసాబ్" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరయ్యే విధంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మరి ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏ మేరకు సక్సెస్ అందుకుంటుందో చూడాలని ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు.

# రెబల్ టర్న్‌తో హౌస్‌లో కలకలం ..




హోస్ట్ కింగ్ నాగార్జున సారథ్యంలో కొనసాగుతున్న బిగ్ బాస్ తెలుగు సీజన్ 9.. 60వ ఎపిసోడ్ ప్రేక్షకులను బాగా అలరించింది. హౌస్‌లో ఫన్నీ మూమెంట్స్‌తో పాటు రెబల్స్ చేసిన సీక్రెట్ టాస్క్‌లు ఎపిసోడ్‌ను మరింత ఆసక్తికరంగా మార్చాయి. బుధవారం జరిగిన టాస్క్‌లో ఆరెంజ్ టీం విజయం సాధించి తమ టీమ్ సభ్యురాలు తనూజకి సేఫ్ గార్డ్ ఇచ్చారు. మరోవైపు హౌస్‌లో రెబల్స్‌గా ఉన్న దివ్య, సుమన్ శెట్టిలు బిగ్ బాస్ ఇచ్చిన టాస్క్‌లను ఎవరికీ తెలియకుండా తెలివిగా పూర్తి చేశారు. ఈ దశలో బిగ్ బాస్, సుమన్ శెట్టిని ఫోన్ ద్వారా సంప్రదించి "మీ పని పూర్తయింది" అని తెలిపి,కొత్త రెబల్‌గా రీతూ చౌదరిని నియమించారు.

రీతూకి బిగ్ బాస్ ఇచ్చిన మొదటి సీక్రెట్ టాస్క్..హౌస్‌లో ఎవరితోనైన కావాలనే సీరియస్‌గా గొడవపెట్టుకోవడం. ఆ తర్వాత కంటెండర్ రేసునుంచి ఒకరిని తప్పించాలి. మొదట గౌరవ్‌తో వాగ్వాదం ప్రయత్నించినా కుదరలేదు. చివరికి ఇమ్మాన్యుయేల్‌తో గొడవ పెట్టుకుని, సాయిని కంటెండర్ రేసు నుంచి తొలగించినట్లు ప్రకటించింది.తర్వాత బిగ్ బాస్ ఇచ్చిన రిలే టాస్క్‌లో ఆరెంజ్, బ్లూ,పింక్ టీమ్స్ పోటీ పడ్డాయి. ఆరెంజ్ టీమ్‌కి చెందిన ఇమ్మాన్యు యేల్, గౌరవ్ కాంబో అద్భుతంగా ఆడి విజయం సాధించారు. దీంతో సేఫ్‌గార్డ్ వారికి లభించింది. అయితే, సేఫ్ గార్డ్ ఎవరికివ్వా లనే దానిపై టీంలో చిన్నపాటి వాగ్వాదం జరిగినా, చివరికి గౌరవ్కు సేఫ్ గార్డ్ దక్కింది. ఇంతలో హౌస్‌లో కొత్తగా రెబల్ ఎవరన్న ఊహాగానాలు మొదలయ్యాయి. కొంతమంది సంజనపై అనుమానాలవ్యక్తం చేశారు. ఆతర్వాత రీతూకి రెండవ సీక్రెట్ టాస్క్‌గా ఇమ్మాన్యుయేల్ ఫ్యామిలీ ఫొటో దాచిపెట్టడం అప్పగించబడింది.

దాన్ని కూడా ఆమె విజయవంతంగా పూర్తి చేసింది. తరువాత బిగ్ బాస్ హౌస్‌మేట్స్‌తో "రెబల్ ఎవరో" గెస్ చేయమని చెప్పారు. చాలామంది గౌరవ్ పేరు చెప్పినా, చివర్లో బిగ్ బాస్ అసలైన రెబల్స్‌ని రివీల్ చేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. మొత్తం మీద ఈ వారం ఎపిసోడ్‌లో భరణి, తనూజ, సుమన్, దివ్య, ఇమ్మాన్యుయేల్, రీతూలు కెప్టెన్సీ కంటెండర్లుగా నిలిచారు. సీక్రెట్ టాస్క్‌లతో, మైండ్ గేమ్‌లతో హౌస్‌లో కొత్త ఉత్సాహం నింపిన ఈ ఎపిసోడ్ బిగ్ బాస్ అభిమానులను బాగా ఎంటర్టైన్ చేసింది.

## క్లైమాక్స్ షూటింగ్‌లో ఉన్నాం.. మహేశ్ సినిమాపై రాజమౌళి క్రేజీ అప్‌డేట్





స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న భారీ చిత్రంపై కీలక అప్‌డేట్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా క్లైమాక్స్ చిత్రీకరణ జరుగుతోందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. అలాగే ఈ నెల 15న 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించి అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ మేరకు రాజమౌళి తన ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. "ప్రస్తుతం ముగ్గురు ప్రధాన నటులతో క్లైమాక్స్ షూటింగ్ జరుగుతోంది. దీంతో పాటు 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ కోసం కూడా భారీగా సన్నాహాలు చేస్తున్నాం. గతంలో మేము చేసిన దానికంటే ఇది చాలా భిన్నంగా, కొత్తగా ఉండబోతోంది. ఈ నెల 15న మీ అందరికీ ఇది కచ్చితంగా గొప్ప అనుభూతిని పంచుతుంది" అని రాజమౌళి పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌కు ముందుగా ఈ రోజు పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేయనున్నట్లు కూడా ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే.. కొన్ని రోజుల క్రితం ఈ సినిమా అప్‌డేట్ కోసం మహేశ్ బాబు, రాజమౌళి మధ్య సోషల్ మీడియాలో ఓ సరదా సంభాషణ జరిగింది. ఈ నెల 1న మహేశ్ 'నవంబర్ వచ్చేసింది రాజమౌళి గారు' అని ట్వీట్ చేయగా, దానికి జక్కన్న 'అవును.. ఈ నెలలో ఏ సినిమాకి రివ్యూ ఇద్దాం అనుకుంటున్నావు?' అంటూ సరదాగా బదులిచ్చారు. దీనికి మహేశ్ స్పందిస్తూ.. 'మీరు ఎప్పటికీ తీస్తూనే ఉండే మహాభారతం గురించి సార్.. ముందుగా నవంబర్‌లో ఏదో ఇస్తానని మాటిచ్చారు, ఆ మాట నిలబెట్టుకోండి' అన్నారు. ఈ సంభాషణలో హీరోయిన్ ప్రియాంక చోప్రా కూడా పాలుపంచుకున్నారు. హైదరాబాద్ వీధుల గురించి ప్రియాంక జనవరి నుంచి ఇన్‌స్టాలో పోస్టులు పెడుతోందని మహేశ్ ఆటపట్టించగా, ప్రియాంక స్పందిస్తూ 'హలో హీరో!!! సెట్‌లో నాతో పంచుకునే కథలన్నీ లీక్ చేయమంటావా? మైండ్‌లో ఫిక్స్ అయితే బ్లైండ్‌గా వేసేస్తా' అంటూ తనదైన శైలిలో బదులిచ్చారు. ప్రియాంక చోప్రా విషయాన్ని బయటపెట్టావంటూ మహేశ్‌ను ఉద్దేశించి "సర్?ప్రైజ్‌ను పాడుచేశావ్" అని రాజమౌళి సరదాగా వ్యాఖ్యానించారు.

# 'పెద్ది' నుంచి 'చికిరి' సాంగ్ వచ్చేసింది..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ అందింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'చికిరి చికిరి' పాట పూర్తి వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. కేవలం లిరికల్ వీడియో కాకుండా నేరుగా పూర్తి వీడియో సాంగ్‌ను విడుదల చేయడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ పాటలో రామ్ చరణ్ వేసిన హుక్ స్టెప్స్ సింప్లీ సూపర్బ్ అనే చెప్పాలి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో రామ్ చరణ్ 'పెద్ది' అనే పాత్రలో కనిపించనుండగా, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా విడుదలైన పాటలో, తన ప్రేయసి 'చికిరి'ని ఊహించుకుంటూ 'పెద్ది' కొండ అంచున నిలబడి నృత్యం చేసే సన్నివేశాలను అద్భుతంగా చిత్రీకరించారు. "ఆ చంద్రుల్లో ముక్క జారిందే దీనక్క... నా ఒళ్లంతా ఆడిందే తైతక్కా" అంటూ సాగే సాహిత్యం మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. సాధారణ ప్యాంటు, షర్టు ధరించి మెడలో కర్చీఫ్ కట్టుకుని చరణ్ వేసిన సిగ్నేచర్ స్టెప్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం పాటకు ప్రాణం పోసింది. మోహిత్ చౌహాన్ గాత్రం ఆకట్టుకుంది. "కాటుక అక్కర్లేని కళ్లు... అలంకరణ అక్కర్లేని అరుదైన నా చికిరి" వంటి పంక్తులు సాహిత్యం విలువలను చాటిచెబుతున్నాయి. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేం దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215